'సహకారం' బలోపేతం

- సమీక్షలో సిఎం ఆదేశం
- పిఏసిఎస్ నష్టాలపై పరిశీలన

లోపలి పేజీలో..

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 11 | విజయవాడ, శుక్రవారం 11 ఆగస్టు 2023 | 8+8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 11 August 2023 | Rs



చంద్రయాన్ కన్నుతో చందమామ

ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3లోని కెమెరా ఈ నెల 6న తీసిన చందమామ ఫొటో. ఈ చిత్రాన్ని ఇస్రో గురువారం విడుదల చేసింది.

మౌన వ్రతం భగ్నం

ఫలించిన ప్రతిపక్షాల వ్యూహం

- మణిపూర్‌పై సభలో ఎట్టకేలకు నోరువిప్పిన మోడీ
- మూజువాణి ఓటుతో వీగిన అవిశ్వాసం
- చర్చలో పాల్గొన్న 27 పార్టీల నుంచి 59 మంది సభ్యులు
- దుమ్మెత్తిపోయడమే లక్ష్యంగా ప్రధాని ప్రసంగం
- చర్చలో పాల్గొనని టిడిపి

మణిపూర్‌లో శాంతి నెలకొల్పుతాం

- దోషులను శిక్షించడానికి సాధ్యమైనదంతా చేశాం
- లోక్‌సభలో ప్రధాని మోడీ

7

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్‌లో అంతులేని హింసాకాండ కొనసాగుతున్నా నీరో చక్రవర్తిలా వ్యవహరించిన కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు నోరుమెదిపింది. మణిపూర్ మారణకాండపై మౌనవ్రతం దాల్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీని సభకు రప్పించి..ప్రసంగించేలా చేయడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు పన్నిన 'అవిశ్వాస' వ్యూహం ఫలించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం ప్రతిపక్షాల వాకౌట్ మధ్య మూజువాణి ఓటుతో వీగిపోయింది.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సుదీర్ఘంగా 2.13 గంటల పాటు ప్రసంగించారు. మణిపూర్ మారణకాండపై బదులివ్వకుండా ప్రతిపక్షాల ఐక్యకూటమి 'ఇండియా'పై దుమ్మెత్తిపోయడమే ప్రధానంగా ఆయన ప్రసంగం సాగింది. ఇందుకు నిరసనగా ప్రతిపక్షాల సభ్యులు వాకౌట్ చేశారు. కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ ప్రతిపాదించిన ఈ అవిశ్వాస తీర్మానంపై మంగళవారం ప్రారంభమైన చర్చలో ప్రధాని మోడీ, గౌరవ్ గొగోయ్ సహా 27 పార్టీలకు చెందిన 59 మంది సభ్యులు పాల్గొన్నారు. చర్చకు ప్రధాని సమాధానం ఇచ్చిన తర్వాత అవిశ్వాస తీర్మానంపై మూజువాణి ఓటింగ్ జరిగింది.

లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష ఎంపిలు ప్రధానమంత్రి ఎక్కడని ప్రశ్నిస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. ప్లకార్డులు చేబూని నినాదాల హోరెత్తించారు. ప్రతిపక్షాల ఆందోళన మధ్యే లోక్‌సభ స్పీకర్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించారు. తర్వాత కొద్దిసేపటికే సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. అంతరం అవిశ్వాస తీర్మానంపై చర్చ కొనసాగింది. బిజెపి ఎంపీలు నిర్మలా సీతారామన్, జ్యోతిరాదిత్య సింధియా, రాజ్యవర్ధన్ సింగ్ రాథోర్, లాకెట్ ఛటర్జీ, విజయ్ భఘేల్, బండి సంజయ్, రాజ్‌దీప్ రాయ్ (బిజెపి), రాజశ్రీ మల్లిక్ (బిజెడి), ప్రిన్స్ రాజ్, చిరాగ్ పాశ్వాన్ (ఎల్‌జెఎస్‌పి), అధిర్ రంజన్ చౌదరి, హిడి ఈడెన్ (కాంగ్రెస్), మహువా మోయిత్రా (టిఎంసి), డిఎన్‌వి సెంథిల్‌కుమార్ (డిఎంకె), రాహుల్ రమేష్ (శివసేన షిండే), అముల్ రామ్‌సింగ్ కోల్హే (ఎన్‌సిపి), విజయ్ కుమార్ (జెఎంఎం), థామస్ థామస్ చాజికడన్ (కెసిఎం), గిరిధరి యాదవ్ (జెడియు), కొత్త ప్రభాకర్ రెడ్డి (బిఆర్‌ఎస్), హనుమన్ బెనివాల్ (ఆర్‌ఎల్‌పి), అసదుద్దీన్ ఒవైసి (ఎంఐఎం), బద్రుద్దీన్ అజ్మల్ (ఎఐయుడిఎఫ్), నబ కుమర్ శరణ్య (ఇండిపెండెంట్) తదితరులు మాట్లాడిన తరువాత ప్రధాని మోడీ ప్రసంగించారు. అనంతరం మూజువాణి ఓటుతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది.

ప్రతిపక్ష ఎంపీలు వాకౌట్

అవిశ్వాస తీర్మానంపై ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగిస్తుండగా మణిపూర్ అంశంపై కాకుండా ప్రతిపక్షాలపై ఆరోపణలు గుప్పించడమే లక్ష్యంగా ఆయన ప్రసంగం సాగడంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశాయి. 'మణిపూర్..మణిపూర్..' అంటూ బిగ్గరగా నినాదాలు చేశారు. ఆ తర్వాత ప్రధాని ప్రతిపక్షాలపై దాడిని కొనసాగించారు. దీనికి నిరసనగా ప్రతిపక్షాల సభ్యులు వాకౌట్ చేశారు.

చర్చలో పాల్గొనని టిడిపి

అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో టిడిపి మినహా అన్ని పార్టీలు పాల్గొన్నాయి. మూడు రోజుల పాటు జరిగిన చర్చలో టిడిపి నుంచి ఒక్కరూ కూడా మాట్లాడలేదు. ఒక్కొక్క ఎంపి ఉన్న పార్టీల సభ్యులు కూడా చర్చలో పాల్గొన్నారు. కానీ ముగ్గురు సభ్యులున్న టిడిపి నుంచి చర్చలో ఎవ్వరూ పాల్గొలేదు. ఇటీవలి లోక్‌సభ, రాజ్యసభల్లో కీలకమైన ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుపై జరిగిన చర్చలోనూ టిడిపి ఇదే వైఖరి తీసుకుంది.

అవిశ్వాసానికి ఎంఎన్‌ఎఫ్ మద్దతు

ప్రతిపక్ష ఇండియా కూటమి ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీ మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్‌ఎఫ్) మద్దతు ఇచ్చింది. ఆ పార్టీ ఎంపి సి లాల్రోసంగ తాను అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేస్తానని తెలిపారు. మణిపూర్‌లో హింసాకాండను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.

సిఇసి, ఇసి నియామకాల్లో

కేంద్రం పెత్తనం

- రాజ్యసభలో బిల్లు
- ఎంపిక కమిటీ నుంచి సిజె తొలగింపు
- తీవ్రంగా వ్యతిరేకించిన సిపిఎం, ప్రతిపక్షాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పునకు భిన్నంగా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఇతర ఎన్నికల కమిషనర్ల (సిఇసి) నియామకాల్లో కేంద్ర పెత్తనాన్ని జొప్పిస్తూ మోడీ సర్కార్ మరో దుర్మార్గమైన బిల్లును ముందుకు తెచ్చింది. సిఇసి, ఇసిల (నియామకం, సర్వీస్ నిబంధనలు, పదవీ కాలం) బిల్లును గురువారం రాజ్యసభలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు. ఇప్పటి వరకు సిఇసి, ఇసి నియామకాల కమిటీలో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్నారు. అయితే సిజెఐ స్థానంలో ప్రధానమంత్రి ప్రతిపాదించే కేంద్ర మంత్రి సభ్యులుగా ఉంటారని తాజా బిల్లులో ప్రతిపాదించారు. ప్రతిపాదిత బిల్లు చట్టంగా మారితే సిజెఐ స్థానంలో కేంద్రమంత్రి సభ్యులుగా ఉంటారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల వ్యవస్థ స్వతంత్రంగా పనిచేయాల్సి వుంటుంది. కేంద్రం ప్రతిపాదించిన బిల్లుతో ఎన్నికల వ్యవస్థ స్వతంత్రత దెబ్బతినే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ బిల్లును సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయనకు ప్రతిపక్ష ఎంపిలంతా మద్దతు తెలిపారు. ఛైర్మన్ వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు హోరెత్తించారు. దీంతో సభను వెంటనే ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ శుక్రవారానికి వాయిదా వేశారు. ప్రధాన మంత్రి, ప్రతిపక్ష నేత, సిజెఐ కలిసి చేసిన సిఫారసు మేరకే సిఇసి, ఇసిల నియామకం జరగాలని జస్టిస్ కెఎం జోసఫ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఈ ఏడాది మార్చిలో కీలక తీర్పు వెలువరించింది. స్వతంత్రంగా పనిచేయలేని ఎన్నికల కమిషన్ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని తీర్పులో పేర్కొంది.

కాంట్రాక్టు ఉద్యోగులపై వేటు

- రాష్ట్ర వ్యాప్తంగా 731 మందికి ఉద్వాసన
- జీతాలివ్వలేమంటూ పంచాయతీరాజ్ శాఖ నోటీసులు

Memko.No.B2/Outsourcing(APCOS)/2023, Dated:07.08.2023.

Sub:- PRED – MGNREGS Out sourcing employees working in the PRI Divisions and Sub-Divisions – Payment of Remuneration – Orders issued by the Government – Implementation of Govt. Orders – Certain instructions issued by E.N.C. – Regarding.

Ref:- 1.Memo.No.Budget/MGNREGS/8448/2021 dated: 07.07.2023 of the ENC, PR, Vijayawada.
2.Memo.No.Budget/MGNREGS/8448/2021 dated: 04.08.2023 of the ENC, PR, Vijayawada.

పంచాయతీరాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ అన్ని జిల్లాల సూపరింటెండెంట్ ఇంజనీర్లకు పంపిన ఆదేశాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పంచాయతీరాజ్‌లో టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారిపై ప్రభుత్వం వేటు వేసింది. ఇక నుంచి జీతాలివ్వడం సాధ్యం కాదని పంచాయతీరాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ నుంచి అన్ని జిల్లాల సూపరింటెండెంట్ ఇంజనీర్లకు ఆదేశాలు అందాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 731 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బందిపై వేటు పడనుంది. వీరందరూ 13 సంవత్సరాలుగా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కింద విధులు నిర్వహిస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద వీరిని జిల్లా స్థాయిలో డిస్ట్రిక్టు కంప్యూటర్ సెంటరు (డిసిసి)ల్లో పనిచేయడానికి 2009లో 721 మందిని నియమించారు. వీరందరూ ప్రధానంగా పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో పనిచేస్తూ వచ్చారు. ఈ శాఖ పరిధిలో జరిగే రహదారులు, డ్రెయినేజీ తదితర పనులను పర్యవేక్షణ చేస్తారు. గతేడాది ఉపాధి హామీ పథకం వెబ్‌సైట్లో కేంద్ర ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చింది. గతంలో పర్యవేక్షణ చేస్తున్న టిసిఎస్ కాకుండా ఎన్‌ఐసికి బదిలీ చేసింది. దీంతో ఈ పని కోసం నియమితులైన కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 14 నెలలుగా బకాయిలున్న వేతనాలన్నింటినీ గత నెలలో చెల్లింపులు చేసేసింది. ఇకపై మీరు ఉద్యోగానికి రావద్దని, మిమ్మల్ని తొలగిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి అన్ని జిల్లాల్లోనూ డివిజనల్ స్థాయి అధికారులకు జులై 15న ఉత్తర్వులు అందజేశారు. దీంతో ఒక్కసారిగా టెక్నికల్ అసిస్టెంట్లు వీధినపడ్డారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న శాఖల్లో తమను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు అందరూ డిప్లొమో, కంప్యూటర్ ఆపరేటర్లు అందరూ డిగ్రీతోపాటు పిజిడిసిఎ చేసిన వారున్నారు.

కుటుంబాలు గడవడం కష్టం

ప్రసాద్, ఎపి పంచాయతీరాజ్ సైట్ ఇంజనీర్స్, టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్.

ఈ ఉద్యోగం చేస్తున్న వారంతా డిగ్రీ, డిప్లొమో పూర్తి చేసినవారు. 2009లో వైఎస్. రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్న సమయంలోనే మాకు ఉద్యోగాలు వచ్చాయి. ఉన్న ఫలంగా పనిలేదంటూ బయటకు పంపిస్తే ఎలా బతకాలి. కుటుంబాలన్నీ దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. కనీసం ఎంసిసి మండల కంప్యూటర్ సెంటర్లలో ఖాళీగానున్న పోస్టుల్లో మమ్మల్ని సర్దుబాటు చేయాలని కోరుతున్నాం. ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వం ఆలోచించి మాకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని కోరుతున్నాం.

కబ్జాలకు అడ్డాగా ఎపి

- జగన్ పాలనపై కేంద్రం సీరియస్‌గా ఉంది
- వారాహి విజయ యాత్ర సభలో పవన్ కల్యాణ్

ప్రభుత్వానికి లొంగిపోయిన 'విద్యుత్' జెఎసి

- నిరవధిక సమ్మెకు ఐక్యకార్యాచరణ
- ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ

రుణాలపై స్థిర వడ్డీ రేట్లు

- గృహ, వాహన ఇతర రుణాలకు వర్తింపు
- ఆర్‌బిఐ వెల్లడి
- వడ్డీ రేట్లు యథాతథం

దిగొచ్చిన టమాటా

- మదనపల్లె మార్కెట్లో కిలో రూ.64

లోపలి పేజీలో..

కుంభ రవిబాబు, కర్రి పద్మ

గవర్నరు కోటా ఎమ్మెల్సీలు పద్మ, రవిబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నరు కోటాలో ఖాళీగా ఉన్న రెండు శాసనమండలి స్థానాల్లో కర్రి పద్మ, కుంభ రవిబాబును నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిని గవర్నరు నామినేట్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గతంలో గవర్నరు కోటా ఎమ్మెల్సీలుగా ఉన్న చడిపిరాళ్ల శివనాథరెడ్డి, ఎన్.ఎం.డి.ఫరూఖ్ పదవీకాలం గత నెల 20తో ముగిసింది. ఈ నేపథ్యంలో ఆ స్థానాల్లో నూతనంగా ఇద్దరిని నియమించారు.

డిఎస్‌సి-98 అభ్యర్థులందరికీ పోస్టింగ్స్ ఇవ్వాలి

- కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో డిఎస్‌సి-98 అభ్యర్థులందరికీ పోస్టింగ్స్ ఇవ్వాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌కు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, డిఎస్‌సి-98 పోస్టుల సాధన పోరాట కమిటీ నాయకులు పొదిలి రమణ, ఇ శ్రీనివాసులు, వి మేరీ సుహాసిని, పులివెందుల రమేష్, తదితరులు గురువారం వినతిపత్రం అందజేశారు. డిఎస్‌సి-98 క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించే అంశంలో దళిత, గిరిజన, వెనుకబడిన, మైనారిటీలు, మహిళలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదని వివరించారు. క్వాలిఫైడ్ టీచర్ల భర్తీ ప్రక్రియలో బిసి, ఎస్‌సి, మహిళ, వికలాంగులకు జరిగిన అన్యాయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

'భోళా శంకర్' నిర్మాత నిబంధనలు పాటించలేదు

- ఎపిఎస్‌ఎఫ్‌టివిటిడిసి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కొత్త సినిమా రిలీజ్ సందర్భాల్లో అదనపు షోలు, మొదటివారం టికెట్ రేట్లు పెంచుకునేందుకు గానూ నిబంధనల మేరకు అవసరమైన డాక్యుమెంట్లను ఇవ్వనందునే భోళా శంకర్ సినిమాకు అనుమతులు రాలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫిలిం టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్‌ఎఫ్‌టివిటిడిసి) తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అనుమతులు ఇవ్వలేదనే ప్రచారం అవాస్తవమని పేర్కొంది. ఈ మేరకు గురువారం ఎపిఎస్‌ఎఫ్‌టివిటిడిసి ఒక ప్రకటన విడుదల చేసింది. హీరో, హీరోయిన్, డైరెక్టరు పారితోషికాలు కాకుండా సినిమా నిర్మాణంలో ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ కలిపి రూ.100 కోట్ల బడ్జెట్ దాటిన సినిమాలకు ప్రత్యేకంగా రేట్లను నిర్ణయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది ఏప్రిల్ 11న నిబంధనలతో కూడిన ఉత్తర్వులను జారీ చేసిందని తెలిపారు. భోళా శంకర్ నిర్మాణ సంస్థ అడ్వెంచర్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ 2023 జులై 30న రేట్ల పెంపు కోసం ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా దరఖాస్తు చేసిందని తెలిపింది. విశాఖ పోర్టు, అరకు ప్రాంతాల్లో 25 రోజులు షూటింగ్ చేసినట్లు చెప్పినా అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను జత చేయలేదని తెలిపింది. సెన్సార్ పూర్తయ్యాక సినిమా నిడివిలోని కనీసం 20 శాతం ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించినట్లు ధ్రువీకరణ పత్రాలతోపాటు అఫిడవిట్‌ను జతచేయాలని నిర్మాణ సంస్థకు ఈ నెల 2న లేఖ రాశామని పేర్కొంది. ఆ లేఖకు నిర్మాణ సంస్థ నుండి ఇప్పటిదాకా ఎలాంటి స్పందన రాలేదని తెలిపింది. గతంలో ఆచార్య, వాల్తేరు వీరయ్య నిర్మాతలు 12 రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేసి టికెట్ రేట్లను పెంచుకున్నారని గుర్తు చేసింది.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

సదస్సులో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-విజయవాడ

మణిపూర్ మారణహోమానికి ప్రధాన దోషి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కాగా, రెండవ దోషి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్, మూడవ ముద్దాయి దేశ హోం మంత్రి అమిత్‌షా అని... ఈ ముగ్గురు కూడా వారి వారి పదవుల్లో కొనసాగే అర్హత లేదని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. మణిపూర్‌లో తక్షణం శాంతిని నెలకొల్పేందుకు అన్ని పక్షాలతో కలిపి ఒక శాంతి కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 'మణిపూర్‌లో ఏమి జరుగుతుంది? 'కారణాలు-వాస్తవాలు' అనే అంశంపై విజయవాడలోని ఎంబివికె భవన్‌లో గురువారం సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి ఒ. శాంతిశ్రీ అధ్యక్షత వహించారు. సదస్సునుద్దేశించి లక్ష్మణరావు మాట్లాడుతూ...గత మూడు మాసాల నుంచి అగ్నిగుండంలా మణిపూర్ మాడిపోతుండగా కేంద్రంలోని బిజెపి-మోడీ ప్రభుత్వం చేష్టలుడికి చూస్తుందని, కనీసంగా ఈ అంశంపై పార్లమెంట్‌లో జరిగిన చర్చల్లో కూడా మణిపూర్ ఘటనపై ప్రధాని మాట్లాడకపోవడం ఆయన అహకారం, మతోన్మాద బిజెపి వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో శాంతి కోసం లౌకికవాదులు, ప్రజాస్వామిక వాదులు, అభ్యదయవాదులు అందరూ కలిసికట్టుగా పని చేయాల్సి ఉందని అన్నారు. మణిపూర్ ఘటనలను లోతుగా పరిశీలిస్తే అక్కడి కొండల్లో, అడవుల్లో ఉన్న రూ. వేల కోట్ల ఖనిజ సంపదతో పాటు ఇతర సహజ వనరులు, భూములను కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేయడానికి, కుకీతెగను నిర్మూలించాలని ఒక ప్లాన్ ప్రకారం మతోన్మాద బిజెపి ప్రభుత్వం చేయించిన దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. రాజ్యాంగ విలువలను కాపాడటానికి సుప్రీంకోర్టు అక్కడి ఘటనలను సుమోటాగా తీసుకొని ముగ్గురు రిటైర్డ్ మహిళా జడ్జీలతో ఒక కమిటీని ఏర్పాటు చేయడం, కేసుల దర్యాప్తుకు దత్తాత్రే అనే ఒక సీనియర్ ఐఎస్ ఆఫీసర్ ఏర్పాటు, అలాగే ఆరుగురు డిఐజి ర్యాంక్ ఆఫీసర్లను విచారణకు పంపించడం జరిగిందని తెలిపారు. మణిపూర్ ఘటనలు, బిజెపి మతోన్మాద వైఖరిపై సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు తాజారావు, న్యాయవాది ఎస్‌కె మతిన్ మాట్లాడారు. తొలుత విజయవాడ సమాలోచన నిర్వాహుకులు విజయ్‌ప్రకాష్ ముఖ్యఅతిథులను వేదికపైకి ఆహ్వానించారు. నగరంలోని అభ్యదయవాదులు, మేధావులు, ఆయా రంగాలకు చెందిన వారు పాల్గొన్నారు.

'నీటి పారుదల'పై నిర్లక్ష్యం

- ఎన్‌జిటి ఆదేశాలు బేఖాతర్ : లోకేష్
- 2400 కిలో మీటర్ల మైలు రాయి దాటిన పాదయాత్ర

క్రోసూరు మండలం దొడ్లేరులో ఎత్తిపోతల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న లోకేష్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తాగునీటి పథకాలకు నిర్దేశించిన జలజీవన్‌మిషన్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. నీటి పారుదల రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారని అన్నారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర గురువారం పల్నాడు జిల్లా బెల్లంకొండ, క్రోసూరు మండలాల్లో సాగింది. పెదకూరపాడు నియోజకవర్గం దొడ్లేరు గ్రామం వద్ద పాదయాత్ర 2400 కిలో మీటర్ల మైలు రాయిని దాటింది. ఈ సందర్భంగా టిడిపి అధికారంలోకి రాగానే ఎత్తిపోతల పథకం నిర్మిస్తామని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మాచయపాలెం నుంచి ప్రారంభమైన పాదయాత్ర చంద్రాజుపాలెం, కందిపాడు, ఆవులవారిపాలెం, హసనాబాద్, దొడ్లేరు మీదుగా క్రోసూరు వరకు సాగింది. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో లోకేష్ మాట్లాడుతూ.. నీటి పారుదల రంగాన్ని జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర నిర్లక్ష్యం చేశారని, రహదారుల అభివృద్ధిని గాలికి వదిలివేశారని విమర్శించారు. కందిపాడు గ్రామం వద్ద ఇసుక లారీలు వెళ్తుండగా ఆయన సెల్ఫీ తీశారు. ఇసుక మాఫియా ఆగడాలు పెరిగిపోయాయని, కోర్టు తీర్పులంటే లెక్కలేదని అన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇసుక తవ్వకాలు ఆపేయాలని ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ వైసిపి ప్రభుత్వం యథేచ్ఛగా ఇసుక దోపిడీకి తెగబడుతోందని ఆరోపించారు. దొడ్లేరు గ్రామంలో వైసిపి నేతల ఆగడాలకు నష్టపోయిన బాధితులతో లోకేష్ సమావేశం అయ్యారు. వైసిపి నేతల మాటలు విని ప్రజలను వేధిస్తున్న పోలీసులను వదలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేసి, కటకటాల వెనక్కి పంపుతామని హెచ్చరించారు. చిత్తూరు ఎస్‌పి రిశాంత్‌రెడ్డి తీరును లోకేష్ తప్పుపట్టారు.

అంగళ్లు విధ్వంసానికి పోలీస్ యంత్రాంగమే కారణం

- టిడిపి నేత ధూళిపాళ్ల నరేంద్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చంద్రబాబుపై హత్యాయత్నం, అంగళ్లులో జరిగిన విధ్వంసానికి పోలీస్ యంత్రాంగమే కారణమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నేత ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. పోలీసుల వైఫల్యం వల్లే ప్రతిపక్షనేత చంద్రబాబే లక్ష్యంగా వైసిపి మూకలు పేట్రేగిపోయాయని విమర్శించారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టిడిపి నేతల సంగతి పోలీసులు చూసుకుంటారని వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యల్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. అధికార పార్టీ నేతలకు పోలీస్ వ్యవస్థ ఎంతగా ఊడిగం చేస్తుందో చెప్పడానికి సజ్జల మాటలే నిదర్శనమని అన్నారు. సజ్జల చెప్పినట్లు చంద్రబాబు రెచ్చగొట్టి దౌర్జన్యాలు చేస్తే జగన్, అతని పార్టీ రాష్ట్రంలో ఉండేవా? అని ప్రశ్నించారు. జగన్ దుర్మార్గాలు, దాష్టీకాలు, హత్యా రాజకీయాలతో రాష్ట్రం ఎప్పుడో బీహార్‌ను తలదన్నిందని టిడిపి ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న మరో సమావేశంలో విమర్శించారు. ప్రజల్ని ఎలా హింసించి తన ఖజానా నింపుకోవాలో జగన్ ఆలోచిస్తున్నారని ఆరోపించారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సహా, కొందరు వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు జగన్ అండతో హత్యా రాజకీయాల్లో పోటీపడుతున్నారని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో సమర్థతతో పనిచేసిన డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి నేడు తన విధి నిర్వహణను జగన్ కాళ్ల దగ్గర పెట్టడం పోలీస్ వ్యవస్థకే తలొంపులని అన్నారు.

వైసిపి పాలనలో సాగునీటి ప్రాజెక్టులు నాశనం

- టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు

బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి/కొత్తూరు/ఆమదాలవలస

వైసిపి పాలనలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు నాశనమయ్యాయని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరిలో భాగంగా శ్రీకాకుళం జిల్లా హిరమండలంలో వంశధార ప్రాజెక్టు, సరుబుజ్జిలి మండలం చిగురువలసలో వంశధార-నాగావళి లింక్ కెనాల్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం కొత్తూరులో బహిరంగ సభలో ప్రసంగించారు. టిడిపి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు రూ.68 వేల కోట్లు ఖర్చు పెడితే, వైసిపి ప్రభుత్వం రూ.22 వేల కోట్లు వ్యయం చేసిందన్నారు. వంశధార నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం అమలు చేస్తామని హామీనిచ్చి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే నిర్వాసితులకు ప్రత్యేక ప్యాకేజీ తీసుకొచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వర్క్ ఫ్రం హోం కోసం మండలంలో వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచిందని, తాము వస్తే ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదని, అవసరమైతే తగ్గిస్తామన్నారు. సంక్షేమ, అభివృద్ధి అజెండాగా పూర్తిస్థాయి ఎన్నికల మేనిఫెస్టోను త్వరలో తీసుకొస్తామని తెలిపారు. తనపై హత్యాయత్నం చేసి, తిరిగి తనపైనే హత్యాయత్నం కేసు పెట్టారని చెప్పారు. కేసులకు భయపడి తాను పారిపోనన్నారు. పోలీసులనూ ప్రభుత్వం నేర భాగస్వాములను చేస్తోందని విమర్శించారు. సైకో సిఎంను ఇంటికి పంపాలని కోరారు. అంతకుముందు కొత్తూరు మండలం గూనభద్రలోని ఫంక్షన్ హాల్‌లో పోలవరంతో పాటు ఉత్తరాంధ్రలోని సాగునీటి ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం పారాపురం నుంచి సభా వేదిక వరకు చంద్రబాబు రోడ్ షో నిర్వహించారు. గుంటూరు జిల్లా తాడికొండ వైసిపి ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి దంపతులు చంద్రబాబుతో 20 నిమిషాలు భేటీ అయ్యారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపి రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, నిమ్మకాయల చినరాజప్ప, కిమిడి కళావెంకట్రావు, ఎమ్మెల్యే బెందాళం అశోక్, టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, పాతపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కలమట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎందుకింత కక్ష?

- న్యూస్‌క్లిక్ పోర్టల్‌పై కొనసాగుతున్న వేధింపుల పర్వం
- 2021లోనే దాడులు... సోదాలు
- తాజాగా ఫ్లాటు జప్తు
- ఆర్థిక అవకతవకలంటూ నిరాధార ఆరోపణలు

న్యూఢిల్లీ : తనకు వ్యతిరేకంగా గొంతు విప్పే వారంటే ప్రధాని నరేంద్ర మోడీ ఎంతమాత్రం ఇష్టపడరు. అలాంటిది ఓ స్వతంత్ర మీడియా సంస్థ తన ప్రభుత్వంపై ఆధారాలతో సహా విమర్శలు చేస్తుంటే ఆయనకు రుచిస్తుందా? నిజాలు నిర్భయంగా చెబుతుంటే ఊరుకుంటారా? అందుకే తన చెప్పుచేతల్లో నడిచే సీబీఐ, ఈడీ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతారు. దాడులు చేయిస్తారు. ఆస్తులు జప్తు చేయిస్తారు. కోర్టుల చుట్టూ తిప్పుతారు. అప్పుడు కానీ ఆయన మనసు శాంతించదు. తాజాగా ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ 'న్యూస్‌క్లిక్' ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థకు చెందిన ఫ్లాట్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడి చేసి జప్తు చేసిన ఉదంతం భావ ప్రకటనా స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు లాంటిది. వాస్తవానికి న్యూస్‌క్లిక్ పోర్టల్‌పై కక్షసాధింపు చర్యలు చేపట్టడం ఇది మొదటిసారి కాదు. పోర్టల్ కార్యాలయం పైన, పుర్కాయస్థ నివాసం పైన 2021 ఫిబ్రవరి 9న ఈడీ దాడి చేసింది. వరుసగా ఐదు రోజుల పాటు పోర్టల్‌తో సంబంధమున్న ఎనిమిది ప్రాంతాలలో ఒకేసారి విస్తృతంగా సోదాలు చేసింది. పుర్కాయస్థతో పాటు మరో సంపాదకుడు ప్రంజల్ పాండే నివాసం పైన, ఎడిటోరియల్, అకౌంట్స్ విభాగాలకు చెందిన ఐదుగురు సిబ్బంది నివాసాల పైన కూడా దాడులు జరిగాయి. అదే రోజు రాత్రి మరో ఆరుగురు సిబ్బంది నివాసాలపై దాడి చేశారు. కార్యాలయంలో 38 గంటల పాటు జరిగిన సోదాలు 10వ తేదీ రాత్రి ముగిశాయి. కానీ పుర్కాయస్థ నివాసంలో ఏకంగా 113 గంటల పాటు సోదాలు చేశారు. దాడులు జరుగుతున్నంత కాలం పుర్కాయస్థ, గీతా హరిహరన్‌లను గృహనిర్బంధంలోనే ఉంచారు. బయటికి వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు. కనీసం ఫోన్‌ను ఉపయోగించేందుకు కూడా అనుమతించలేదు.

విదేశీ నిధులు, మనీ లాండరింగ్ ఆరోపణలపై దాడులు జరిగాయంటూ ఈడీ అధికారులను ఉటంకిస్తూ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే తమపై వచ్చిన ఆరోపణలను న్యూస్‌క్లిక్ తోసిపుచ్చింది. అవి నిరాధారమైన ఆరోపణలని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని తెలిపింది. ఎడిటర్స్ గిల్డ్, కమిటీ టూ ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సీపీజే), ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా (పీసీఐ) తదితర సంస్థలు, ప్రజాస్వామ్య వాదులు ఆ దాడులను తీవ్రంగా ఖండించారు. అయినా కుక్క తోక వంకర అన్న సామెతను నిజం చేస్తూ ఇప్పుడు మరోసారి దాడులకు తెగబడ్డారు.

ఏం చేస్తోంది?

అసలు న్యూస్‌క్లిక్ పోర్టల్ మీద ఎందుకింత కక్ష? ఎందుకంటే వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు జరిపిన ఆందోళనలపై ఆ పోర్టల్ పలు కథనాలు ప్రచురించింది. దాని నివేదికలు, విశ్లేషణాత్మక వీడియోలు లక్షలాది మంది పాఠకులను కదిలించాయి. ఇది సహజంగానే ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. న్యూస్‌క్లిక్ పోర్టల్ భావ ప్రకటనా స్వేచ్ఛకు పెద్దపీట వేస్తోంది. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తోంది. ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు ప్రచురించేందుకు ప్రధాన స్రవంతి మీడియా వెనుకాడుతుంటే న్యూస్‌క్లిక్ వంటి స్వతంత్ర సంస్థలు వాస్తవాలను వెలుగులోకి తెస్తున్నాయి. ప్రభుత్వ దుర్నీతిని ఎండగడుతున్నాయి. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పాఠకులకు చేరవేస్తున్నాయి. అందుకే న్యూస్‌క్లిక్‌పై మోడీ ప్రభుత్వం కన్నెర్ర చేస్తోంది. ఆర్థిక అవకతవకలకు పాల్పడిందంటూ తప్పుడు ఆరోపణలతో వేధింపులకు పాల్పడుతోంది. సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌ను ఎలా వేధించారో, అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతిష్టను దెబ్బ తీసేందుకు ఈడీ, ఇతర సంస్థలను ఎలా ప్రయోగించారో అందరికీ తెలిసిందే. చివరికి అమ్నెస్టీ మన దేశంలో తన దుకాణాన్ని మూసేసింది. ఇప్పుడు న్యూస్‌క్లిక్‌ను కూడా అణగదొక్కాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అకృత్యాలు, అరాచకాలను ప్రధాన మీడియా దాచి పెడుతుంటే న్యూస్‌క్లిక్ మాత్రం నిర్భయంగా సమాజానికి చేరవేస్తోంది.

నిర్భయంగా ముందడుగు

న్యూస్‌క్లిక్ వైఖరిని ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోంది. అయితే ప్రభుత్వ దాష్టీకాన్ని చూసి న్యూస్‌క్లిక్ సిబ్బంది భయపడడం లేదు. వేధింపులకు వెరవడం లేదు. ఆర్థిక అవకతవకల ఆరోపణలు వారిని ఏ మాత్రం బాధించడం లేదు. ఇంత జరుగుతున్నా పోర్టల్ సిబ్బంది రాత్రింబవళ్లూ పని చేస్తూ విధినిర్వహణలో తలమునకలై ఉన్నారు. హ్యాట్సాఫ్...

ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం దారుణం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం దారుణమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో- కన్వీనర్ జె.అయోధ్యరామ్ అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెం కూడలిలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 910వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ఎల్‌ఎంఎం, ఎస్‌బిఎం కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాకతప్పదని అన్నారు. ఇప్పటి వరకూ జరిగిన పోరాటాల్లో పాల్గొన్న వారికి పోరాట కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. దీక్షల్లో గోపి, సత్యనారాయణ. ఎల్‌వి.రమణ, త్రినాధ్, భాస్కర్, సుబ్బరాజు, గణేష్ పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష దరఖాస్తు ప్రారంభం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్షకు దరఖాస్తులు ఈ నెల 10 నుంచి ప్రారంభమయ్యాయని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టరు డి దేవానందరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆదర్శ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబరు 12న జరగనున్న ఈ పరీక్షకు సెప్టెంబరు 16 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. ప్రింటెడ్ నామినల్ రోల్స్, ధ్రువపత్రాలు సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాల్లో సెప్టెంబరు 19 వరకు సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం వెబ్‌సైట్ www.bse.ap.gov.in లేదా సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారుల కార్యాలయాల్లో సంప్రదించాలని పేర్కొన్నారు.

కర్నూలులో యుటిఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు

టీచర్ల సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ఘనంగా యుటిఎఫ్ 50 ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. ముందుగా యుటిఎఫ్ జెండాలను ఆ సంఘం నేతలు ఆవిష్కరించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన విద్యావిధానాన్ని విరమించుకోవాలని, సిపిఎస్ రద్దు చేయాలని, పిఆర్‌సి అమలు చేయాలని, డిఎలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలులో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా యుటిఎఫ్ ముందుకు సాగుతుందని తెలిపారు. 'హక్కులు, బాధ్యతలు సమానమని భావించి, సామాజిక స్పృహతో పని చేస్తుందన్నారు. ఉపాధ్యాయులకు నిరంతరం సేవలందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయ ఖాళీల భర్తీలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం ప్రవేశపెట్టి విద్యావ్యవస్థలో అశాస్త్రీయమైన అంశాలను బలవంతంగా రుద్దాలని చూస్తుందన్నారు. పాఠశాలలను విలీనం చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభత్వం ఎంఇఒ-2 పోస్టులను ప్రవేశ పెట్టి వారికి జాబ్‌చార్టును ప్రకటించకపోవడం అన్యాయమన్నారు. వారికి రెండు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఈ అంశాలన్నింటిపై నిరంతరం యుటిఎఫ్ పోరాడుతుందని తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కోరింది. గురువారం వెలగపూడి సచివాలయంలో మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సమక్షంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో మంత్రితోపాటు పట్టణాభివృద్ధిశాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వై శ్రీలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ శివపార్వతి, ఆప్కాస్ ఎమ్‌డి వాసుదేవరావు పాల్గొన్నారు. ఫెడరేషన్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, నాయకులు బి సోమయ్య, బి ముత్యాలరావు, టి తిరుపతమ్మ, జి లక్ష్మి, వెంగమ్మ, జె విజయలక్ష్మి, కృష్ణవేణి, శ్రీనివాసరావు, ఎస్ దాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు సమానపనికి సమానవేతనం, కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్, అలవెన్స్‌లు తదితర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఫెడరేషన్ నాయకులకు మంత్రి ఆదిమూలపు సురేష్ హామీ ఇచ్చారు.

తెలంగాణ గ్రూప్-2 అభ్యర్థులపై లాఠీచార్జి

- టిఎస్‌పిఎస్‌సి కార్యాలయం ముట్టడి ఉద్రిక్తం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) ఆధ్వర్యంలో ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేయాల్సిందేనని అభ్యర్థులు డిమాండ్ చేశారు. వరుస పరీక్షలు వద్దని, సన్నద్ధమయ్యేందుకు తగిన సమయమివ్వాలని కోరుతున్నారు. అయితే వాటిని వాయిదా వేయాలని కోరుతూ వారు చేపట్టిన టిఎస్‌పిఎస్‌సి కార్యాలయం ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. వివిధ జిల్లాల నుంచి వేలాదిగా అభ్యర్థులు తరలొచ్చారు. గ్రూప్-2 వాయిదా వేయాలంటూ ప్లకార్డులు పట్టుకుని పెద్దఎత్తున నినాదాలు చేశారు. టిఎస్‌పిఎస్‌సి కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నించారు. ఈ సమయంలో పోలీసులకు, అభ్యర్థులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దొరికిన వారిని దొరికినట్టుగానే అరెస్టు చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వం దిగొచ్చి పరీక్షలను వాయిదా వేసే వరకు నిరసనను విరమించేది లేదని అభ్యర్థులు స్పష్టం చేశారు. అయితే అభ్యర్థులు భారీగా హాజరు కావడంతో పోలీసులు వారిని చెదరగొట్టేందుకు లాఠీచార్జీ చేశారు. కొందరు అభ్యర్థులకు స్వల్పంగా గాయాలయ్యాయి. దీంతో అక్కడ పరిస్థితి ఘర్షణ వాతావరణానికి దారితీసింది. శాంతియుతంగా నిరసన చేపట్టిన అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని పలువురు ఖండించారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ బి జనార్ధన్‌రెడ్డి అందుబాటులో లేరని, అభ్యర్థుల ఆందోళనకు సంబంధించిన సమాచారాన్ని ఆయనకు పంపించామని కార్యదర్శి అనితా రామచంద్రన్ అభ్యర్థులతో చెప్పారు. చైర్మెన్ వచ్చాక రెండు రోజుల్లో (48 గంటల్లో) నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో అభ్యర్థులు ఆందోళనను విరమించారు.

రామ్‌లీల మైదానంలో ఉద్యోగుల ఆందోళన

ఎన్‌పిఎస్ వద్దు

- పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి
- ఢిల్లీలో ఉద్యోగ సంఘాల మహార్యాలీ

న్యూఢిల్లీ : కొత్త పెన్షన్ విధానాన్ని (ఎన్‌పీఎస్) తొలగించి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. ఈ మేరకు ఢిల్లీలో 'పెన్షన్ హక్కుల మహా ర్యాలీ'ని నిర్వహించారు. ఢిల్లీలోని రామ్‌లీల మైదానంలో గుమిగూడిన ఉద్యోగులు ఆందోళనను నిర్వహించారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని నినాదాలు వినిపించారు. రైల్వే యూనియన్ నాయకుల బృందం ప్రకటించినట్టుగా పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ (జేఎఫ్‌ఆర్‌ఓపీఎస్) లేదా నేషనల్ జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ (ఎన్‌జేసీఏ) జాయింట్ ఫోరమ్ గొడుగు కింద 'పెన్షన్ రైట్స్ మహార్లీ' పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీలో వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎన్‌జేసీఏ జాతీయ కన్వీనర్, ఆలిండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌ఎఫ్) ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా మాట్లాడుతూ.. జనవరి 1, 2004 తర్వాత ప్రభుత్వ సేవలను ప్రారంభించిన ఉద్యోగులలో గణనీయమైన భాగం కొత్త పెన్షన్ స్కీమ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు. "ఈ ఉద్యోగులు తమ పదవీ విరమణ అనంతర అవకాశాల గురించి భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పాత పెన్షన్ స్కీమ్ నుంచి తొలగించబడ్డారనీ, అసంకల్పితంగా కొత్త పెన్షన్ స్కీమ్ కింద ఉంచబడ్డారని భావిస్తున్నారు" అని తెలిపారు. "దీని కారణంగా లక్షలాది మంది ఉద్యోగుల భవిష్యత్తు ప్రమాదంలో ఉన్నది. అందుకే మేము పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ కోసం జాయింట్ ఫోరమ్‌ను ఏర్పాటు చేసాము" అని మిశ్రా తెలిపారు.

మీడియాతో మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకులు సిహెచ్ నర్సింగరావు, ఓబులేష్

ప్రభుత్వానికి లొంగిపోయిన 'విద్యుత్' జెఎసి

- నిరవధిక సమ్మెకు ఐక్యకార్యాచరణ
- ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపి రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (ఎపిఎస్‌పిఇజెఎసి) ప్రభుత్వానికి లొంగిపోయిందని ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ విమర్శించింది. రాష్ట్రప్రభుత్వంపై పోరాడకుండా యాజమాన్యం విసిరిన భిక్షతో జెఎసి సర్దుకుపోవడం పట్ల విద్యుత్ ఉద్యోగులంతా భగ్గుమంటున్నారని పేర్కొంది. విజయవాడలోని దాసరి భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐటియు, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సిహెచ్ నర్సింగరావు, జి ఓబులేసు మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వంతో జెఎసి కుదుర్చుకున్న ఒప్పందం విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, ఇంజనీర్లందరికీ హాని కలిగిస్తుందని, దీని వలన తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. ఆగస్టు 8వ తేదిన జెఎసి చలో విద్యుత్ సౌధకు ఇచ్చిన పిలుపును పోలీసు అనుమతులు లేవనే సాకుతో నిలిపివేశారని పేర్కొన్నారు. వర్క్ టు రూల్ ప్రకటించి అమలు చేయలేదని, ఇది ప్రభుత్వానికి లొంగిపోవడం కాదా అని ప్రశ్నించారు. తిరుపతిలో పోలీస్ అనుమతి ఇవ్వకపోయినా తాము పోరాట మూడు వేల మందితో ధర్నాను జయప్రదం చేశామని గుర్తుచేశారు. విశాఖలో ఆగస్టు 10వ తేదిన ర్యాలీ కూడా పెద్దఎత్తున నిర్వహించామన్నారు. తాము చేయగలుగుతున్నా, ఉద్యోగుల్లో పెద్ద సంఘాలున్న జెఎసి ఎందుకు చేయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జెఎసి నాయకులు లోపయికారి ఒప్పందాలు కుదుర్చుకొని విజిలెన్స్ అధికారుల బెదిరిస్తే విద్యుత్ ఉద్యోగులకు అన్యాయం చేయడం తగునా అని ప్రశ్నించారు. విద్యుత్ కార్మికుల డిమాండ్లలో ఏ ఒక్క దానిని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వం అనుకున్న విధంగా ఫిట్‌మెంట్ కేవలం 8శాతానికే పరిమితం చేసిందని తెలిపారు. ప్రధానంగా జరిగిన పిఆర్‌సి చర్చల్లో పర్సనల్ పే కూడా తొలగించకుండా రివర్స్ పిఆర్‌సి చేశారని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులరైజ్ చెయ్యడంపై జెఎసి ఏ రోజూ సీరియస్‌గా చర్చించలేదన్నారు. 2018లో కూడా జెఎసి ద్రోహం చేసిందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని అమలు చేయకుండా 2018లో ఇచ్చిన బేసిక్ వేతనంపై రెండు శాతం మాత్రమే పెంచడం అంటే కాంట్రాక్టు వారికి తీవ్ర ద్రోహం చేసినట్లే అని పేర్కొన్నారు. తెలంగాణలో నేరుగా వేతనం రూ.41 వేలు చెల్లిస్తున్నారని, రాష్ట్రంలో మాత్రం పెరిగిన జీతంతో కలుపుకున్నా రూ.21వేలు కూడా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జెఎల్ఎం గ్రేడ్-2లను పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. వీలైనంత త్వరలో అన్ని యూనియన్లు చర్చించుకొని నిరవధిక సమ్మెకు ఐక్య కార్యాచరణ రూపొందించాలన్నారు. దీనికి అందరూ సిద్ధపడాలని కార్మిక సంఘాలు, కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు డి సూరిబాబు, ఎఐటియుసి అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుడొక మాట.. ఇప్పుడొక మాట..

- ఎన్నికల కమిషనర్ల నియామకంపై బిజెపి ద్వంద్వవైఖరి

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి పదవి రాజ్యాంగ బద్ధమైన స్థానమని, ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వ జేబు సంస్థగా మారకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలంటే ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే కొలీజియంలో ప్రధాని, లోక్‌సభ, రాజ్యసభలో ప్రతిపక్ష నేతలు, సుప్రీం ప్రధాన న్యాయమూర్తి, న్యాయ శాఖ మంత్రి సభ్యులుగా ఉండాలని 2012 జూన్2న అప్పటి బిజెపి పార్లమెంటరీ పార్టీ చైర్మన్ ఎల్‌కె అద్వానీ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు లేఖ రాశారు. కానీ, మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం నేడు దీనికి పూర్తి భిన్నంగా భారత ప్రధాన న్యాయమూర్తికి చోటు లేకుండా చేస్తూ వివాదాస్పద బిల్లును గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టింది.

LOSS OF DOCUMENT

This is to bring to the notice of General Public that, we have lost our Sale deed No. 3738/1982 dated 11.08.1982 registered at The Sub Registrar Mangalagiri on Koneru Lakshmaiah Charities Any body finds, may handover the same at Koneru Lakshmaiah Education Foundation, Admin office at: 29-36-38, Museum Road, Governorpeta, Vijayawada, Andhra Pradesh - 520 002.

Contact : 6305483212

'సహకారం' బలోపేతం

- సమీక్షలో సిఎం ఆదేశం
- పిఎసిఎస్ నష్టాలపై పరిశీలన

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుంచి డిసిసిబిలతోపాటు, సహకార మార్కెటింగ్ నెట్ వర్క్‌ను కూడా పటిష్టపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఎసిఎస్‌లు) నష్టాల్లో ఎందుకు ఉన్నాయన్న అంశంపై పూర్తిస్థాయిలో పరిశీలన చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు కూడా లాభాల బాటలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటేనే రైతులు, మహిళల స్థితిగతులు బావుంటాయని, సహకార రంగం కూడా అప్పుడే లాభాల బాట నడుస్తుందని అన్నారు. వ్యవసాయ కార్యకలాపాలు, మహిళల స్వయం ఉపాధి కార్యక్రమాలకు తక్కువ వడ్డీకే రుణాలు అందించాలని, తద్వారా వాటిని చేయిపట్టుకుని నడిపించగలుగుతామని చెప్పారు. ఆర్‌బికెల రూపంలో ప్రతి గ్రామంలోనూ అప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల శాఖలు ఉన్నట్లేనని తెలిపారు. మరే ఇతర బ్యాంకులకు లేని సదుపాయం వీటికి ఉందని పేర్కొన్నారు. ఆప్కాబ్‌లోనూ గతంలో చూడని పురోగతి కనిపిస్తోందని, దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఇప్పటికే రుణాలకు సంబంధించిన దరఖాస్తులను ఆర్‌బికెల ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు స్వీకరిస్తున్నాయని చెప్పారు. అలాగే డిసిఎంఎస్ పనితీరుపై పూర్తిస్థాయి అధ్యయనం చేయాలని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు వాటి ధరలపై ఎప్పటికప్పుడు సిఎం యాప్ ద్వారా వివరాలు వస్తున్నాయని, ఎక్కడైనా కనీస గిట్టుబాటు ధర లభించకపోయినా, నిరాశజనంగా ఉన్నా తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే ప్రాథమిక, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ వ్యవస్థలు డిసిఎంఎస్ ద్వారా సమన్వయం చేయాలన్నారు. వీటన్నిటి మీద సమూల అధ్యయనం చేసి చర్యల కోసం తగిన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లో, పిఎసిఎస్‌ల్లో ప్రొఫెషనలిజం పెంచాలని కోరారు. నవంబర్ నాటికి అన్నిచోట్ల కంప్యూటరీకరణ చేయాలని తెలిపారు. బంగారంపై రుణం భరోసా ఉన్న రుణ ప్రక్రియ అని, దీనివల్ల నష్టం ఉండదని అన్నారు దీనిని దృష్టిలో ఉంచుకుని తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వాలన్నారు.

పెరిగిన కార్యకలాపాలు

సహకారశాఖ సమీక్షలో బ్యాంకులకు సంబంధించిన పలు అంశాలను అధికారులకు సిఎంకు తెలిపారు. 2019తో పోలిస్తే 2023 నాటికి పిఎసిఎస్ ఆర్థిక కార్యకలాపాలు 84.32 శాతం పెరిగాయని తెలిపారు. 2019 వరకూ ఆర్థిక కార్యకలాపాలు రూ.11,884 కోట్లు కాగా, 2023 నాటికి రూ.21,906 కోట్లకు చేరాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 400 పిఎసిఎస్‌లు నష్టాల నుంచి బయటకు వచ్చాయని వివరించారు. ఆప్కాబ్‌లో 2019లో రూ.13,322 కోట్లు లావాదేవీలు ఉండగా 2023 మార్చి నాటికి రూ.36,732 కోట్లకు పెరిగాయని వివరించారు. ఈ నాలుగేళ్లలో పెరిగిన ఆర్థిక కార్యకలాపాల విలువ రూ.14,440 కోట్లని, 175 శాతం వృద్ధి రేటు ఉందని తెలిపారు. నిరర్థక ఆస్తులు 50 శాతానికి పైగా తగ్గాయని చెప్పారు.

దిగొచ్చిన టమాటా

- మదనపల్లె మార్కెట్లో కిలో రూ.64

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

సామాన్య ప్రజలకు భారీ ఊరట లభించింది. నెల రోజులుగా ఆకాశాన్ని అంటిన టమాట ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. గత నెల 30న కిలో టమాట రూ.196 పలకగా... ప్రస్తుతం రూ.50కు పడిపోయింది. గత నాలుగు రోజులుగా అన్నమయ్య జిల్లా మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌కు దిగుబడి పెరగడంతో ధరలు అమాంతం తగ్గుముఖం పట్టాయి. గురువారం ఏ గ్రేడ్ కిలో టమాట రూ.50 నుంచి రూ.64 వరకు, బి గ్రేడ్ రూ.36 నుంచి రూ.48 పలికింది. సగటున కిలో రూ.44 నుంచి రూ.60 పలికింది. మదనపల్లి మార్కెట్ చరిత్రలోనే తొలిసారిగా గత నెల 30న కిలో టమాట రూ.196 పలికింది. ఇక వినియోగదారులకు చేరేసరికి ఆ రేటు భారీగా పెరిగిపోయింది. దీంతో అప్రమత్తమైన ప్రభుత్వం సబ్సిడీ పేరుతో కిలో రూ.50కు రాష్ట్రంలోని మార్కెట్ సెంటర్లలో విక్రయించింది. ఇతర రాష్ట్రాల నుంచి టమాటను తెప్పించేందుకు ప్రయత్నించింది. గత మూడు రోజులుగా రోజు రోజుకు టమాట దిగుబడి పెరగడం, ఇతర రాష్ట్రాలలో టమాట పంట సాగు పెరగడంతో రేట్లు తగ్గుముఖం పట్టినట్టు వ్యాపారస్తులు చెబుతున్నారు మదనపల్లి మార్కెట్‌లో బుధవారం మొదటి రకం 10 కిలోల టమాట గరిష్టంగా రూ.1040 పలకగా కనిష్టంగా రూ.1020, రూ.960 పలికింది. రెండవ రకం గరిష్టంగా రూ.940 పలకగా కనిష్టంగా రూ.900, రూ.800 పలికింది. 351 మెట్రిక్ టన్నుల టమాట మార్కెట్‌కు చేరాయి. గురువారం మొదటి రకం 10 కిలోలు గరిష్టంగా రూ.640 పలకగా కనిష్టంగా రూ.600 నుంచి రూ. 500 పలికింది. రెండవ రకం గరిష్టంగా 480 పలకగా కనిష్టంగా రూ.440 నుంచి రూ. 360 పలికింది. 391 మెట్రిక్ టన్నులు మార్కెట్‌కు చేరాయని వ్యాపారస్తులు తెలిపారు. రేట్లు సాధారణ స్థితికి చేరుకుంటుండటంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. అప్పుల ఊబిలో నుండి బయటపడుతున్న తరుణంలో ఒక్కసారిగా రేట్లు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి నిలకడగా టమాట రేట్లు ఉండేలా చూడాలని కోరుతున్నారు.

ఎన్‌టిపిసిలో ప్రమాదం

- ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - పరవాడ (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా పరవాడలోని సింహాద్రి ఎన్‌టిపిసిలో కన్వేయర్ బెల్టు ప్లాట్ ఫారం విరిగిపడటంతో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఇద్దరు కార్మికులు మృతిచెందారు. మరో ఇద్దరు కార్మికులకు గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. ఎన్‌టిపిసిలోని ఫ్లోగ్యాస్ డీశాలినేషన్ (ఎఫ్‌జిడి) ఏరియాలో కన్వేయర్ బెల్టు ట్రాక్ కన్‌స్ట్రక్షన్ వర్క్ జరుగుతోంది. ఈ క్రమంలో బెల్టు ప్లాట్‌ఫారం తెగిపడటంతో కార్మికులు ఎస్‌కె ట్రిక్ (32), చాపర్ (26) మృతిచెందారు. గాయపడ్డ ఇద్దరు కార్మికులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

సమగ్ర విచారణ జరపాలి

సింహాద్రి ఎన్‌టిపిసిలో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని, గాయపడిన కార్మికులకు ఉచితంగా వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలో కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాణాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కబ్జాలకు అడ్డాగా ఎపి

బహిరంగ సభలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

- జగన్ పాలనపై కేంద్రం సీరియస్‌గా ఉంది
- వారాహి విజయ యాత్ర సభలో పవన్ కల్యాణ్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'ఆంధ్రప్రదేశ్ భూ కబ్జాలకు అడ్డాగా మారిపోయింది. జగన్ పాలనపై కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది. జనం బాగుండాలంటే జగన్ పోవాలి. 2024 ఎన్నికల్లో వైసిపిని తరిమికొట్టాలి' అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖలోని జగదాంబ జంక్షన్‌లో జనసేన ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన 'వారాహి విజయ యాత్ర సభ'లో ఆయన మాట్లాడారు. జగన్‌ను 'నువ్వు' అంటూనే సంబోధిస్తానని పదేపదే చెప్పారు. జగన్ నాయకుడు కాదని, వ్యాపారస్తుడని, విశాఖలోని ప్రభుత్వ సంస్థల ఆస్తులన్నింటినీ అమ్మకానికి పెట్టాడని ఆరోపించారు. ఉత్తరాంధ్రను కాలుష్యానికి డంపింగ్ యార్డుకు మార్చిన ఘనత జగన్‌దేనన్నారు. త్వరలో విశాఖకు జగన్ వస్తాడని తెలిసిందని, పరవాడ పరిశ్రమల కాలుష్య గొట్టాల వద్ద ఇల్లు తీసుకుని ఆ విషవాయువులు పీల్చితే బాగుంటుందని హితవుపలికారు. ఎయును దౌర్భాగ్య స్థితిలోకి ప్రస్తుత వైస్‌ఛాన్సలర్ నెట్టారని, గంజాయి, మందు సరఫరాలకు కేంద్రంగా అది మారిపోయి దేశంలోని వర్సిటీల్లో 76వ స్థానానికి దిగజారిందని విమర్శించారు. సిపిఎస్ రద్దు, ఏటా 2.50 లక్షల మందికి ఉద్యోగాలు, జాబ్ కేలండర్ హామీలేవీ అమలు కాలేదన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను కూడా అమ్మకానికి పెట్టాడంటూ 'జగన్ ఒక దొంగ' అని పవన్ వ్యాఖ్యానించారు. 2024లో జనసేన అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే విశాఖలోని భూ కబ్జాలన్నింటినీ బయటకు లాగి దోషులపై చర్యలు తీసుకుని వైజాగ్ వీధుల్లో నడిపిస్తామన్నారు. తాను 2014లో టిడిపికి మద్దతిచ్చినప్పుడు ప్రత్యేక హోదా కోసం నన్ను అమితంగా ఇష్టపడే మోడీకి వ్యతిరేకంగా వెళ్లాల్సి వచ్చినందుకు తర్వాత బాధపడ్డానని వెల్లడించారు.

పాక్ పార్లమెంట్ రద్దు

ఇస్లామాబాద్ : ప్రధాని షెహబాజ్ షరీఫ్ సిఫార్సు మేరకు పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీని అధ్యక్షులు అరిఫ్ అల్వి గురువారం లాంఛనంగా రద్దు చేశారు. ఈ ఏడాది చివరిలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు ఆపద్ధర్మ ప్రధానిని నియమించే విషయమై ప్రతిపక్ష నేతతో ప్రధాని ఆ తర్వాత చర్చలు జరిపారు. ఆపద్ధర్మ ప్రధాని నియామకం జరిగేవరకు షరీఫ్ తన విధులను నిర్వర్తిస్తారు. పాక్ రాజ్యాంగంలోని 58వ అధికరణ కింద నేషనల్ అసెంబ్లీని బుధవారం అర్ధరాత్రి రద్దు చేసినట్లు అధ్యక్ష భవనం ఒక ప్రకటన జారీ చేసింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆపద్ధర్మ ప్రధాని పేరును ఖరారు చేయడానికి మూడు రోజుల గడువుంది. అయితే ప్రధాని, ప్రతిపక్ష నేత ఒక పేరును ఆమోదించడంలో విఫలమైన పక్షంలో ఈ విషయం పార్లమెంట్ స్పీకర్ ఏర్పాటు చేసిన కమిటీకి నివేదిస్తారు. ఆ కమిటీ మూడు రోజుల్లోగా తాత్కాలిక ప్రధానిని నియమించాల్సి వుంది. ఒకవేళ ఆ కమిటీ కూడా విఫలమైతే పాక్ ఎన్నికల కమిషన్ రెండు రోజుల్లో తాత్కాలిక ప్రధానిని ఎంపిక చేస్తుంది. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ప్రతిపాదించిన పేర్ల నుండి ఆ వ్యక్తిని ఎంపిక చేస్తారు.

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
(CIN : L85110KA1987PLC008699)
డి.నెం.4-1-1, గాయత్రి ప్లాజా, మొదటి అంతస్తు, కొరిటెపాడు మెయిన్ రోడ్, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064, సెల్ : 7625079146, ఇ-మెయిల్ : guntur@canfinhomes.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి
1. శ్రీ కుచిమంచి సుబ్రమణ్యం (ఋణగ్రహీత 1), డోర్ నెం.60-6-10, 3వ వీధి, పాలిక్లినిక్ రోడ్, మొగల్‌రాజ్‌పురం, సిద్ధార్థ నగర్, విజయవాడ-520010.
2. శ్రీమతి కుచిమంచి సావిత్రి (ఋణగ్రహీత 2), డోర్ నెం.60-6-10, 3వ వీధి, పాలిక్లినిక్ రోడ్, మొగల్‌రాజ్‌పురం, సిద్ధార్థ నగర్, విజయవాడ-520010.
3. మాలెంపాటి పూర్ణ కుమారి (హామీదారు), ఫ్లాట్ నెం.113, స్వామిజీ అపార్ట్‌మెంట్, వెంకటాద్రి బ్లాక్, చంద్రమౌళి నగర్, గుంటూరు-522006.

మీలో నెం.1, 2 & 3 ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి మా గుంటూరు బ్రాంచి నుండి గృహఋణ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతాలో తేది.01.08.2023 నాటికి రూ.5,78,985/- (అక్షరాల ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల తొమ్మిది వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ + వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు బకాయి ఉన్నారు.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

షెడ్యూలు -ఎ : గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్-జిల్లా, నందివెలుగు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, అమ్మకపు దస్తావేజు నెం. 2581/2014 ప్రకారం, డి.నెం.11/3 వద్ద ఉన్న మొత్తం ఎ.0-70 సెంట్లలో దక్షిణంవైపు 1849 చ॥గ॥ల నందు రాధా రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ ఆస్తి. హద్దులు : ఉత్తరం : అరిశెట్టి రాధారాణి గారి మిగిలిన ప్లాటు, దక్షిణం : హనుమాన్ పాలెం రోడ్, తూర్పు : కె.గంగాధర్ తిలక్ గారి భూమి, పడమర : అరిశెట్టి వెంకట రావు గారి భూమి,
షెడ్యూలు -బి : గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్-జిల్లా, నందివెలుగు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డి.నెం.11/3 వద్ద ఉన్న 1849 చ॥గ॥ల నందు 54.60 చ॥గ॥లు అవిభాజ్యమైన మరియు అనిర్దేశ్యపువాటా కలిగి, 1100 చ॥అ॥లు (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో కలిపి) ప్లింత్ ఏరియాతో ఉన్న రాధా రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ నందు మొదటి అంతస్తు, సెమి ఫినిష్డ్ డబుల్ బెడ్ రూమ్ కలిగిన ఫ్లాట్ నెం.204 యావత్తు ఆస్తినకు హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై మరియు లిఫ్ట్, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్.

పైన పేర్కొనబడిన SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును బ్యాంకు మీకు జారీచేసినది. దిగువ సంతకందారుడు సదరు నోటీసులను ఋణగ్రహీత/లు చివరిగా తెలిపిన చిరునామాల ఆవరణల యందు అతికించడమైనది. అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది. మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా క్రమము తప్పి NHB మార్గదర్శకాల ప్రకారం ది.29.07.2023 నాటి నుండి ఎన్.పి.ఏగా వర్గీకరించబడినది. ఈ నోటీసు ప్రకటన తేది నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తేది.01.08.2023 నుండి వడ్డీ+ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి పైన తెలిపిన సదరు మొత్తమును 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీ పైన SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులైతారు. ఇంకా తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలు/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

ప్రదేశం : గుంటూరు
తేది : 10.08.2023
సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
కొత్తపేట - గుంటూరు బ్రాంచి : ఓల్డ్ క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు.

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీదేవి ఇండస్ట్రీస్, డోర్ నెం. 37, ఆర్. అగ్రహారం, కమ్మ శేషయ్య గ్రౌండ్ దగ్గర, గుంటూరు - 522003. అప్లికెంట్ : మెస్సర్స్ శ్రీదేవి ఇండస్ట్రీస్, ప్రొ॥ శ్రీమతి తేళ్ళ లక్ష్మి, భర్త : వీరరాఘవయ్య, డోర్ నెం. 4-24-11/ఎ, 8వ లైన్, ముత్యాలరెడ్డి నగర్, గుంటూరు - 522007. హామీదారు లేటు శ్రీ కంచేటి రమేష్ గారి చట్టపరమైన వారసులు : 1) శ్రీమతి కంచేటి సుకుమారి, భర్త : రమేష్, ఫ్లాట్ నెం. 504, అంజని విల్లా, 2వ లైన్, ఆంజనేయ నగర్, జెకెసి కాలేజి రోడ్డు, గుంటూరు - 522006. 2) శ్రీ కంచేటి సూర్యతేజ, తండ్రి : రమేష్, ఫ్లాట్ నెం. 504, అంజని విల్లా, 2వ లైన్, ఆంజనేయ నగర్, జెకెసి కాలేజి రోడ్డు, గుంటూరు - 522006. 3) శ్రీ కంచేటి రాఘదేవ్, తండ్రి : రమేష్, ఫ్లాట్ నెం. 504, అంజని విల్లా, 2వ లైన్, ఆంజనేయ నగర్, జెకెసి కాలేజి రోడ్డు, గుంటూరు - 522006.

ఫెసిలిటీ / లోన్	లిమిట్స్	సమయం	ది. 31-07-2023 నాటికి బకాయి మొత్తము (రూ.)
MSME Cash Credit	Rs. 15,00,000/-	31-08-2018	Rs. 11,59,491-08
Term Loan	Rs. 10,00,000/-	31-08-2018	Rs. 7,47,287-24
UGECL (GCLE 3.0)	Rs. 6,60,000/-	10-11-2021	Rs. 7,64,364-00
		Total	Rs. 26,71,142-32

పూర్తిగి చెల్లించిన స్టాక్‌కి చెందిన ప్రాథమిక హామీ (ధూప్ స్టిక్ పరిశ్రమ) : కంచేటి రమేష్ తండ్రి : వీరరాఘవయ్య గారి పేరిట పల్నాడు జిల్లా, బెల్లంకొండ మండలం, గంగిరెడ్డిపాలెం గ్రామ పంచాయితీ, గుంటూరు నుండి పిడుగురాళ్ళ రోడ్డు, విజయలక్ష్మి డెయిరీ & వెంకటేశ్వర యాష్ బ్రిక్ ఇండస్ట్రీస్ దగ్గర, డి.నెం. 215/2, ప్లాట్ నెం. 6కి చెందిన 193.60 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి హద్దులు : తూర్పు : వై. రామస్వామి గారి ఆస్తి, పడమర : 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం : జి. శ్రీనివాసరావు గారి ఆస్తి, ఉత్తరం : ఎ. రమాదేవి గారి ఆస్తి.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు ఎం.ఎస్.ఎం.ఇ క్యాష్ క్రెడిట్, టర్మ్‌లోన్ మరియు యుజిఇసిఎల్ లోన్ ల క్రింద మా కొత్తపేట గుంటూరు బ్రాంచి వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను ది. 20-07-2023 న నిరర్థక ఆస్తిగా (NPA) వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుప బడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
తేది : 01-08-2023 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
విజయవాడ ఎమ్‌పిఎఫ్ బ్రాంచ్
మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ ప్రాంగణం, విజయవాడ-1.
ఫోన్: 0866-2518969, 8331015691.

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, విజయవాడ ఎమ్‌పిఎఫ్ బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: శ్రీ గాజులవర్తి దేవిడ్ రాజు మరియు హామీదారు: శ్రీమతి గాజులవర్తి మేరీ దేవిడ్ వారు చెల్లించవలసిన బకాయి రూ.7,36,353/- (అక్షరాల ఏడు లక్షల ముప్పై ఆరు వేల మూడు వందల యాభై మూడు రూపాయలు) + వడ్డీ కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, విజయవాడ ఎమ్‌పిఎఫ్ బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 14-09-2023న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 14-09-2023, ఉ॥ 10.30 గం.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, విజయవాడ ఎమ్‌పిఎఫ్ బ్రాంచ్ అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0002425 వారికి తేది: 12.09.2023, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, మణిపురం కాలనీ, వార్డు నెం. 24, పాత అసెస్‌మెంట్ నెం. 19666/1, కొత్త అసెస్‌మెంట్ నెం.66017, డి.నెం. 15-3-65/A, డి.నెం. 456 కలిగిన 62.68 చ॥గ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: షేక్ అబ్దుల్ సత్తర్ మరియు ఖాదర్‌బీబీ ఆస్తి, పడమర: సీతామహాలక్ష్మి ఆస్తి, ఉత్తరం: నంబూరు వసుమతి (చర్చి).

రిజర్వు ధర: రూ. 19,11,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,91,100/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, విజయవాడ ఎమ్‌పిఎఫ్ బ్రాంచ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు: ఫోన్: 0866-2518969, 8331015691.
ఇ-వేలం విధానం కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222

తేది: 09.08.2023, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

SBFC
ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్)
రిజిస్టర్డు ఆఫీసు: యూనిట్ నం.103, మొదటి అంతస్తు, సి& బి స్క్వేర్, సంగం కాంప్లెక్ష్, చాకల గ్రామం, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059.

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(2) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసులు జారీచేసి, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీలలో స్వాధీనంచేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ కు చెల్లింపులుచేయుటకు లోబడి ఉంటుంది.

రుణగ్రహీతల పేరు& చిరునామా& డిమాండ్ నోటీసు తేది	ఆస్తుల వివరణ& స్వాధీనతా తేది	స్వాధీనతా ప్రకటనలో డిమాండ్‌చేసిన మొత్తాలు (రూ)
1. సాంబశివ రావు గోపాలం, 2. నాంచారయ్య గోపాలం, ఇ.నం.5-11-49, వేంకటేశ్వర నగర్, మౌలాలి ఆర్‌ఎస్ నిలయం, హైదరాబాద్, తెలంగాణ-500040. డిమాండ్ నోటీసు తేది: 17 నవంబర్ 2021. లోన్ నం. 10600001333డిహెచ్ (పిఆర్00685502)	ఖాళీ నివాసిత సైటు విస్తీర్ణం 532.4చ.గ.లకు డి.నం.68/ఎం, సబ్-డివిజన్ తరువాత డి.నం.68/3-4 లో లింగాపురం గ్రామం, లింగాపురం గ్రామపంచాయతి ఏరియా, అమరావతి మండలం, అమరావతి సబ్-డిస్ట్రిక్ట్, నర్సారావుపేట్ రిజిస్టర్డు జిల్లా, గుంటూరు రెవెన్యూ జిల్లా గల ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు షెడ్యూలు ఆస్తి: సరిహద్దులు: తూర్పు: గోవింద్ బాబు& ఇతరులకు చెందిన సైటు, దక్షిణం: బిలూరి వీరయ్యకు చెందిన సైటు, పడమర: గోపాలం వేంకటేశ్వర రావు & ఈ వెండర్‌చేత ఇతర్కుకు దారి విక్రయించిన సైటు, ఉత్తరం: నాదేండ్ల వేంకటేశ్వర్లుకు చెందిన సైటు, ఈ సరిహద్దుల్లో 532.4చ.గ.ల సైటు. స్వాధీనతా తేది: 09 ఆగస్టు, 2023	14 ఫిబ్రవరి 2023 నాటికి రూ.22,63,908/- (రూపాయలు ఇరువై రెండు లక్షల అరవై మూడు వేల తొమ్మిది వందల ఎనిమిది మాత్రమే)

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.
ప్రదేశం: గుంటూరు, తేది: 11.08.2023 సం/- అధీకృత అధికారి, ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

HDFC BANK We understand your world
రిజిస్టర్డు ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్), ముంబయి-400 013 మరియు
దీని ఒక కార్యాలయం: రిటైల్ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ అట్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, 1-థింక్ టెక్నో క్యాంపస్, కంజుర్‌మర్గ్ (ఈస్ట్), ముంబయి-400042.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టిన ఆస్తుల అమ్మకం కొరకు అమ్మకపు సమాచారం మరియు బహిరంగ ప్రకటన

ఆస్తులపై రుణం/ఓవర్‌డ్రాఫ్ట్ రూపేనా రుణ సదుపాయాలు పొందుట కొరకు, బ్యాంకుకు తాకట్టుపెట్టిన ఆస్తుల అమ్మకంకు సంబంధించి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (ది "బ్యాంక్") యొక్క దిగువ పేర్కొన్న రుణగ్రహీతలను ఇందుమూలంగా ప్రకటన ఇవ్వబడుచున్నది.
అంగీకరించిన రుణ నియమాల ప్రకారం బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు డిఫాల్టిచెందిన దృష్ట్యా, దిగువ రుణ ఖాతాలు డెలినిక్వెట్ స్థితిలో ఉన్నవి. బ్యాంకు ఈ రుణగ్రహీతలకు దిగువ పేర్కొన్న తేదీన ఫైనల్ సేల్ నోటీసుతోసహా అనేక నోటీసులను జారీచేసింది, దిగువ ఖాతాల్లో పూర్తి బకాయి మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు 7 రోజుల సమయం సమకూర్చింది మరియు బ్యాంకు తాకట్టును ఇన్‌వోక్డ్‌చేసింది, విఫలం చెందిన ఏదైతే, బ్యాంకు ఈ విషయంలో తదుపరి నోటీసు ఇవ్వకుండానే తాకట్టుపెట్టిన సెక్యూరిటీస్‌ను అమ్మకంకు పెట్టు అవకాశాలు ఉంటాయి.
రుణగ్రహీతలు అశ్రద్ధచేసి మరియు తిరిగి చెల్లించుటలో విఫలం చెందారు, అందుకుగాను బ్యాంకు రుణ అగ్రిమెంట్ క్రింద దాని హక్కులను వినియోగించుకొని, బ్యాంకుకు రుణగ్రహీతలచే స్వయంగా బకాయిలను రాబట్టుట కొరకు 18 ఆగస్టు, 2023న లేదా తరువాత సెక్యూరిటీస్ /తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించు/డిస్పోజ్‌చేయుటకు నిర్ణయించారు. రుణగ్రహీతలు ఇది కూడా గమనించవలసిందిగా కోరునది ఏమనగా, ఈ విషయంలో ఏదేని తదుపరి నోటీసు ఇవ్వకుండానే, ఒక (1) క్యాలెండర్ రోజు లోగా తాకట్టుపెట్టిన సెక్యూరిటీను విక్రయించుటకు బ్యాంకుకు కావలసిన మార్జిన్‌లో తదుపరి డెఫిసెన్సీ నెలకొల్పుటకు స్టాక్ మార్కెట్‌లో వొలటిలిటీకు తదుపరి బకాయి కి తాకట్టుపెట్టిన సెక్యూరిటీస్ విలువ ఏ సమయమునైనా అంచనా వేయబడుతుంది. తాకట్టుపెట్టిన సెక్యూరిటీస్ యొక్క అమ్మకం నుండి రాబట్టిన మొత్తాలును సద్దుబాటుచేయబడుతుంది, ఏవేని మిగతా మొత్తాలను తిరిగి చెల్లించుట కొరకు బ్యాంకు రుణగ్రహీతల నుండి రాబట్టు అవకాశాలు ఉంటాయి.

క్ర. సం.	రుణ ఖాతా నంబరు	రుణగ్రహీత పేరు	8 ఆగస్టు, 2023 నాటికి బకాయి మొత్తాలు	అమ్మకపు ప్రకటన తేది
1	XXXX1156	రాధాకృష్ణ మూర్తి దివాలా	57,343.36	10-Aug-23
2	XXXX7219	గూడె పరమేశ్వర రావు	2,91,342.28	10-Aug-23

తేది: 11.08.2023 సం/-
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
గన్నవరం బ్రాంచ్ (6082)
1-183, మీ సేవ కేంద్రం ఎదురుగా, శ్రీనగర్ కాలనీ, గన్నవరం, ఆంధ్రప్రదేశ్.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత(లు): శ్రీమతి కాసాని శ్యామలా రాణి మరియు శ్రీ తాతా చలపతి రావు వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ. 23,47,374.05/- (అక్షరాల ఇరవై మూడు లక్షల నలభై ఏడు వేల మూడు వందల డెబ్బై నాలుగు రూపాయలు మరియు ఐదు పైసలు) మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది 17.04.2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని 07.08.2023వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీతలు, హామీదారులు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ప్రత్యేకముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్, గన్నవరం బ్రాంచ్ వారికి తేది. 07-08-2023 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ. 23,60,448.67 + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.
సెక్షన్ 13, సబ్-సెక్షన్(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
ఐటమ్ నెం-1: కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రేషన్, గన్నవరం సబ్-రిజిస్ట్రీ, గన్నవరం మండలం మండలం మరియు గ్రామం, పంచాయితీ వార్డు నెం. 9, సమీప డోర్ నెం. 127 , సర్వే నెం. 427/3C, మొత్తం 320 చ॥గ॥ లేదా 268.00 చ॥మీ॥ లలో అవిభాజ్యపు భూమి 30 చ॥గ॥ లేదా 25.08 చ॥మీ॥. హద్దులు: తూర్పు: గట్టమనేని వెంకటేశ్వరరావు, షేక్ సిలార్ ఆస్తి, దక్షిణం: తిరుమల శ్రీనివాసరావు ఆస్తి, పడమర: పంచాయితీ రోడ్డు, ఉత్తరం: తిరుమల శ్రీనివాసరావు ఆస్తి.
ఐటమ్ నెం-2: పైన తెలిపిన ఐటమ్ నెం.1 స్థలంలో నిర్మించిన గ్రూప్ హౌస్ "తిరుమల కాస్టిల్", బ్లాక్ నెం.బి, గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా, ఉమ్మడి ఏరియా, కారు పార్కింగ్ ఏరియా 1066.6 చ॥అ॥ గల ఫ్లాట్ నెం. 104. హద్దులు: తూర్పు: మెట్లు మరియు ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: పార్కింగ్ ప్రదేశం.

తేది: 07-08-2023 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: గన్నవరం కెనరా బ్యాంక్

సంపాదకీయం

క్విట్ ఇండియా స్ఫూర్తితో...

భారత జాతీయోద్యమంలో ఒక ప్రధాన ఘట్టంగా నిలిచిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా క్విట్ కార్పొరేట్ అంటూ ఆగస్టు 9న కార్మిక, రైతు, వ్యవసాయకార్మిక సంఘాలు ఉమ్మడిగా వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించడం స్వాగతించదగినది. సంపద సృష్టి కోసం తమ స్వేదాన్ని చిందించే శ్రామిక ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సంఘాలు, సంస్థలూ ఈ కార్యక్రమాలను చేపట్టడం ముదావహం. నరేంద్రమోడీ నేతృత్వంలోని కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనను తిప్పికొట్టడానికి బలమైన ఐక్య ప్రతిఘటన అవసరం. అంతవరకూ అనేక సందర్భాల్లో మొండిగా వ్యవహరించిన మోడీ ప్రభుత్వం ఏడాదికిపైగా సాగిన ఢిల్లీ రైతు ఉద్యమానికి తలొగ్గక తప్పలేదు. తొలిసారి దేశ ప్రజలకు బహిరంగంగా ప్రధాని క్షమాపణ చెప్పారు. రైతు ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఐక్య ఉద్యమాలు సాగాయి, సాగుతున్నాయి. ఆ క్రమంలోనే కేంద్ర ట్రేడ్‌యూనియన్లు, రైతు ఉద్యమానికి సారథ్యం వహించిన సంయుక్త కిసాన్ మోర్చాలోని భాగస్వామ్య సంఘాలు, సంస్థల మధ్య ఐక్యత, ఐక్య కార్యాచరణ పెంపొందాయి. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో, కొన్ని రాష్ట్రాల్లో జిల్లా, తాలూకా స్థాయిలోనూ సదస్సులు, ఉమ్మడి సమావేశాలు నిర్వహించి దశలవారీగా ఉద్యమ కార్యాచరణను రూపొందించడం ద్వారా శ్రామికుల సంఘాలమధ్య ఐక్యత పెంపొందింది. వివిధ రంగాలకు సంబంధించిన శ్రామిక ప్రజల సమస్యల పట్ల పరస్పర సంఘీభావం, ఏకీభావం బలోపేతం కావడం హర్షణీయం.

ప్రజల సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడానికి బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్వేష రాజకీయాలపై ఐక్యంగా పోరాడాలని ఆగస్టు 9 కార్యక్రమాల్లో జనం నినదించారు. దేశంలో నరేంద్ర మోడీ విచ్చిన్న రాజకీయాలను ఎదుర్కొనేందుకు కార్మికులు, రైతులనే కాకుండా ఉద్యోగులు, వ్యవసాయ కూలీలను మరింతగా సంఘటితం చేయాలన్నది సత్సంకల్పం. ఇప్పుడున్న కార్పొరేట్ కంపెనీలు బ్రిటీష్‌కు చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీని మించి లూటీ చేస్తున్నాయని ఆయా సభల్లో వక్తలు వివరించారు. జాతీయోద్యమంతో ఏ మాత్రం సంబంధంలేని సంఘ్‌పరివార్ శక్తులు ప్రస్తుతం అధికారంలోకి వచ్చి ప్రజల మధ్య మతం పేరుతో విద్వేషాలు సృష్టిస్తున్నాయి. సదస్సు నినాదమైన క్విట్ మోడీ.. సేవ్ ఇండియా నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలని నిర్ణయించారు. దోపిడికి వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులను పారద్రోలేందుకు జాతీయోద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ ఉద్యమాన్ని చేపట్టాలన్నారు. కాశ్మీర్, మణిపూర్‌లలో సృష్టించిన మత ఛాందస వాదాన్ని ఇప్పుడు హర్యానాకు తీసుకొచ్చారని, ఈ జాడ్యాన్ని దేశమంతా పాకేలా కుట్ర చేస్తున్నారని వారు సరిగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఇప్పటికే విమానాశ్రయాలు, ఎయిర్ ఇండియా, ఓడరేవులను, రోడ్లను అమ్మేసిన నరేంద్ర మోడీ ప్రజల త్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలన్న కుట్రకు వ్యతిరేకంగా ప్రజల అండదండలతో స్టీల్ కార్మికులు, యావత్ రాష్ట్ర కార్మికవర్గం సాగిస్తున్న పోరాటాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలి. ప్రత్యేక హోదాను తిరస్కరించి, విభజన హామీలను గాలికొదిలేసి బిజెపి కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ద్రోహం చేస్తుంటే అధికార వైసిపి, ప్రతిపక్షంలోని టిడిపి, జనసేన నిలదీయాల్సిందిపోయి లొంగిపోవడం దివాళాకోరుతనమని ఆ యా సభల్లో వివిధ సంఘాల నేతలు ఎండగట్టడం సరైనదే!

ఈ ఉద్యమం తదుపరి దశగా ఆగస్టు 14 రాత్రి ఆట పాట వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్న పిలుపు సముచితమైనది. శ్రామిక వర్గాల డిమాండ్లపై కేవలం వారు మాత్రమేగాక యావత్ ప్రజానీకమూ ఉద్యమాల్లో పాల్గొనడం అవసరం. అటువంటి విశాల ఉద్యమంగా అభివృద్ధి కావడానికి సాంస్కృతికంగానూ ఏకీభావం రూపొందాలి. అంటే శ్రామికులందరి కుటుంబ సభ్యులూ ఉద్యమాల్లో పాల్గొనాలి, లేదా గట్టి చేదోడునివ్వాలి. సాంస్కృతిక సమ్మేళనాలు అందుకు దోహదపడతాయన్నది నిర్వివాదాంశం. ఆగస్టు 14న చేపట్టే వివిధ కార్యక్రమాల్లో ప్రజలు విస్తృతంగా పాల్గొని, శ్రామికోద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోతారని ఆశిద్దాం. కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనకు బుద్ధి చెబుతారని ఆకాంక్షిద్దాం.

మంచి మాట

మీ బానిసత్వాన్ని
మీరే పోగొట్టుకోవాలి.
అందుకు దేవుడి మీద కానీ
మహానుభావుల మీద కానీ
ఆధారపడకూడదు.

- బి.ఆర్. అంబేద్కర్,
భారత రాజ్యాంగ నిర్మాత

ఉపాధ్యాయునితోనే ఉత్తమ బోధనాభ్యసన

విశ్లేషణ

ఎస్.పి.మనోహర్ కుమార్

విద్యారంగంలో సాంకేతికత కోవిడ్ కాలంలో విస్తృతంగా ఉపయోగించబడింది. ఆ సమయంలో విద్యారంగం దెబ్బతినకుండా డిజిటల్ విధానం ఆదుకుంది. కానీ ఆధునిక సాంకేతికత అందుబాటులో లేక కోట్లాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యారు. ఆ తర్వాత ప్రపంచవాప్తంగా పరిస్థితులు మెరుగుపడ్డాక కూడా సాంకేతికతను ఉపయోగించడం మనం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో 14 దేశాలలో చదువులపై సాంకేతిక రంగ ప్రభావాన్ని అధ్యయనం చేసిన యునెస్కో ఇటీవల 'గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్ట్-2023'ను విడుదల చేసింది. ఈ సందర్భంగా యునెస్కో డైరెక్టర్ జనరల్ ఆడ్రే అజూలే స్పందిస్తూ- ఏ సాంకేతిక సాధనం కూడా ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదు. విద్యార్థుల అభ్యసనానికి సాంకేతిక సాధనాలు అదనపు వనరులుగా మాత్రమే ఉండాలి. అది విద్యాభ్యసన మెరుగుదలకు ఉపయోగపడేలా ఉండాలి. నేటి తరం విద్యార్థికి సాంకేతికత లేకపోయినప్పటికీ జీవించడమెలాగో నేర్పించాలి-అని కోరారు. ఈ అధ్యయనంలో వచ్చిన ఫలితాల ఆధారంగా భవిష్యత్ విద్యా ప్రణాళికలను ప్రకటించాలని ప్రపంచ దేశాలలోని విద్యారంగ నిపుణులు, విద్యా ప్రణాళికా రచయితలను కోరారు.

స్మార్ట్‌ఫోన్ల ద్వారా విద్యాబోధన వలన లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుంది. విద్యార్థి కేంద్రంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలి. డిజిటల్ పరికరాల అతి వినియోగం వలన విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు చోటుచేసుకుని అతిగా స్పందించడం పెరిగింది. డేటా సురక్షితం కాకపోవడంతో సైబర్ నేరాలు పెరిగాయి. విద్యార్థులలో ఏకాగ్రత, స్థిరంగా ఆలోచించే తత్వం దెబ్బ తింటుంది. విద్యార్థులలో డిజిటల్ అసమానతలు పెరిగిపోతున్నాయి. డిజిటల్ విద్యా వనరులు అత్యంత ఖరీదైనవిగా ఉన్నాయి. 31 శాతం మందికి కనీసం డిజిటల్ విద్య అందుబాటులో లేదు. విద్యార్థి-ఉపాధ్యాయుల మధ్య ఉండాల్సిన కనీస కమ్యూనికేషన్ కూడా దిగజారిపోతుంది. దీనిని నిలువరించని పక్షంలో భవిష్యత్తులో అతిగా సాంకేతికతను ఉపయోగించే విద్యార్థి, సృజనాత్మక ఆలోచనలు కోల్పోయి, నిత్య జీవితంలో యాంత్రికంగా మారిపోయే దుస్థితి ఉంది...అంటూ యునెస్కో నివేదిక పలు హెచ్చరికలు కూడా చేసింది.

యునెస్కో నివేదిక కొన్ని సిఫార్సులను సైతం చేసింది- ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకునే సందర్భంలో వాణిజ్య ప్రయోజనాలతో పాటు సామాజిక లాభాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. స్వల్పకాలిక ప్రయోజనాల కంటే, దీర్ఘకాలిక నష్టాలను లెక్కవేయాలి. డిజిటల్ విధానాన్ని ఉపయోగించే సందర్భంలో విద్యార్థుల, ఉపాధ్యాయల వ్యక్తిగత డేటా గోప్యత, భద్రతకు చట్టాలు చేయాలి. విద్యార్థుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయకుండా జాగ్రత్త పడాలి. విద్యారంగంలో సాంకేతికతను విద్యార్థుల అభ్యసన మెరుగుపడేందుకు ఉపయోగించాలి. ఉపాధ్యాయులకు డిజిటల్ సాంకేతికత సహకారిగా మాత్రమే ఉండాలి. ఉపాధ్యాయలకు ప్రత్యామ్నాయంగా మారకుండా జాగ్రత్తపడాలి. తరగతిలో స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించివేయాలని సూచించింది.

> పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్లు వద్దని యునెస్కో రిపోర్టు సూచిస్తుండగా... ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్లను తప్పనిసరిగా వినియోగించాల్సిన పరిస్థితి. ఉపాధ్యాయులకు బదులుగా సాంకేతికతను ఉపయోగించడం సరైనది కాదు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి, నాణ్యమైన ఉపాధ్యాయ వర్గాన్ని అందించడం ద్వారా బోధనాభ్యసన మెరుగుపడాలి. సాంకేతిక పరికరాలు ఉపాధ్యాయులకు సహాయకారిగా మాత్రమే ఉండాలనే యునెస్కో సూచనలను పరిగణన లోకి తీసుకుని భవిష్యత్ విద్యారంగ ప్రణాళికలు రూపొందించాలి.

బోధనలో సాంకేతిక సరైనదేనా?

డిజిటల్ విద్యా విధానం వలన చదువులు మెరుగు పడ్డాయని చెప్పడానికి నేటికీ బలమైన అధ్యయనం లేదు. విద్యార్థులలో ఆలోచనాశక్తిని కట్టడి చేసే విధానంగా సాంకేతికత నిలుస్తుంది. సృజనాత్మకతను కోల్పోయేట్టు చేస్తుంది. లెర్నింగ్ బై డూయింగ్‌కు ఇది పూర్తి విరుద్ధం.

అందరికీ సమానంగా అందుతుందా?

డిజిటల్ సాంకేతిక పరికరాలు అత్యంత ఖరీదైనవిగా ఉన్నాయి. పైగా ఇవి ప్రతి 36 నెలలకు అప్‌గ్రేడ్ కావడమో లేదా కొత్తవి రావడమో జరుగుతుంది. ఈ క్రమంలో డిజిటల్ విద్య కొందరికే అందుబాటులో ఉంటున్న సంగతి కోవిడ్-19 కాలంలో మన అనుభవంలోకి వచ్చిందే.

డిజిటల్ విద్యా విధానంలో బోధనాభ్యసనాన్ని కొలవగలమా?

సాంకేతిక రంగంలో అభ్యాస ప్రక్రియ (లెర్నింగ్ ప్రాసెస్) ఒకవైపు నుంచే ఉంటుంది. రెండవ వైపు స్తబ్దుగా ఉండటం వలన లెర్నింగ్ ప్రాసెస్‌ను సాంకేతిక పరంగానే అంచనా వేయగలం. అంతేగానీ పూర్తి స్థాయి అంచనా వేయలేం. నాణ్యతను అంచనా వేయలేం.

సుదీర్ఘకాలం నిలబడగలిగేనా?

విద్యా రంగంలో సాంకేతికతను ఉపయోగించడం వలన విద్యాభ్యసనం సుదీర్ఘకాలం నిలబడుతుందని చెప్పగలిగే అధ్యయనాలు నేటికీ అందుబాటులో లేవు. సాంకేతికతతో వ్యక్తిగత వెసులుబాటు బాగున్నా సామాజికంగా అది కలిగించే దుష్పరిణామాలను దృష్టిలో ఉంచుకొని విద్యావిధాన నిర్ణయాలు తీసుకోవాలని యునెస్కో నివేదిక ప్రపంచ దేశాలకు సూచించింది. గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్ట్-2023 సూచనలను తక్షణమే అమలు చేయడానికి ఫ్రాన్స్, ఫిన్లాండ్, నెదర్లాండ్స్ దేశాలు అంగీకరించడం మంచి పరిణామంగా చెప్పవచ్చు. చైనాలో ఇప్పటికే బోధనలో సాంకేతికతను 30 శాతం మించకుండా కట్టడి చేయడం జరిగింది. మిగిలిన ప్రపంచ దేశాలు ఆ దిశగా ముందడుగు వేస్తాయని ఆశిద్దాం. ఏ దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా విద్యారంగంలో సాంకేతికత బోధన మెరుగుదలకు మాత్రమే ఉపయోగపడాలి. దీనితోపాటు ఆన్‌లైన్ విద్య అనేది బోధనలో అభ్యసనలో అదనపు వనరుగా వుండాలి. ఆంధ్రప్రదేశ్‌లో గత రెండు సంవత్సరాలుగా విద్యారంగంలో సాంకేతికతకు పెద్ద పీట వేయడం చూస్తున్నాం. దీనికంటే రెండు సంవత్సరాల ముందు నుంచే యాప్‌ల పేరుతో నిరంతరం పాఠశాల, ఉపాధ్యాయుల, విద్యార్థుల సమాచార సేకరణ జరుగుతున్నది. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల ముఖ ఆధారిత హాజరు, విద్యార్థుల మార్కుల నమోదు చేయాల్సి వుంటోంది. ఇవిగాక పాఠశాలలో టాయిలెట్లు, గుడ్లు, చిక్కీ, బియ్యం వంటి నిరంతర రోజువారీ అంశాలను ఉపాధ్యాయులే నమోదు చేయాల్సి వస్తున్నది. వీటివలన ప్రాథమిక పాఠశాలల్లో విలువైన బోధనా సమయాన్ని కోల్పోతున్నాం.

మూడవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు టోఫెల్ ప్రోగ్రామ్, అదే విధంగా ఐఎఫ్‌పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్)ను ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే అమలుకు తెచ్చారు. దేశం మొత్తం మీద పాఠశాలల్లో 25,000 ఐఎఫ్‌పిలు వాడుకలో వున్నాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 15,694 పాఠశాలల్లోని 30,230 క్లాస్‌రూములకు ఐఎఫ్‌పిలను అందించారు. అదే విధంగా 3, 4, 5 తరగతులకు స్మార్ట్ టీవీలు అందించారు. ఎ.పి ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం జరిగింది.

ఈ ఐఎఫ్‌పిల వినియోగానికి సంబంధించి రాష్ట్రంలో ఉపాధ్యాయులందరికి జులై మొదటి వారంలో రెండు రోజుల పాటు అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఐఎఫ్‌పిలకు బైజూస్ కంటెంట్‌ను జోడించి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించాలని శిక్షణా సమయంలో చెప్పారు. తరగతి గదిలో ఐఎఫ్‌పిల ద్వారా బోధన వల్ల ఉపాధ్యాయులు పాసివ్‌గా ఉండే పరిస్థితి ఏర్పడుతుంది. రోజులో ఎక్కువ భాగం ఐఎఫ్‌పిలను విద్యార్థి చూడటం వలన మొదట్లో ఉన్న ఇంట్రెస్ట్ క్రమేపీ తరుగుతుంది. దీనికి తోడు కొంతమంది ఉపాధ్యాయులు టెక్నాలజీ సమర్థవంతంగా ఉపయోగించలేక పోవచ్చు. విద్యార్థులు అతిగా స్క్రీన్‌లను చూడటం వలన కంటి సమస్యలు తలెత్తే పరిస్థితి ఏర్పడుతుంది.

గత అయిదు సంవత్సరాలుగా ఒక డిఎస్‌సి నోటిఫికేషన్ వేయలేదు. పైగా ప్రభుత్వం జీవో 117 ద్వారా పాఠశాలల విలీనం చేసింది. దీనివలన రాష్ట్రంలోని 3 జిల్లాలలో తప్ప మిగిలిన అన్ని జిల్లాలలో ఉపాధ్యాయ పోస్టులు మిగులుగా వున్నట్టు కన్పించసాగాయి. నాణ్యమైన ఉపాధ్యాయుల నియామకం చేయకుండా ఉన్నత పాఠశాలల్లో టిపిఆర్‌ను పెంచి ఉపాధ్యాయులపై తీవ్రమైన భారం పెంచడం, పర్యవేక్షణలతో ఉపాధ్యాయులపై తీవ్రమైన ఒత్తిడికి గురిచేయడం విద్యా రంగానికి మంచిది కాదు.

పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్లు వద్దని యునెస్కో రిపోర్టు సూచిస్తుండగా... ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్లను తప్పనిసరిగా వినియోగించాల్సిన పరిస్థితి. ఉపాధ్యాయులకు బదులుగా సాంకేతికతను ఉపయోగించడం సరైనది కాదు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి, నాణ్యమైన ఉపాధ్యాయ వర్గాన్ని అందించడం ద్వారా బోధనాభ్యసన మెరుగుపడాలి. సాంకేతిక పరికరాలు ఉపాధ్యాయులకు సహాయకారిగా మాత్రమే ఉండాలనే యునెస్కో సూచనలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్ విద్యారంగ ప్రణాళికలు రూపొందించాలి.

/ వ్యాసకర్త, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,
సెల్ : 9490762412 /

అభిప్రాయం

ఫ్లయింగ్ కిస్ కదిలించిందా?

ఔరా! రాహుల్‌గాంధీ ఫ్లయింగ్ కిస్‌కు ఇంత పవర్ ఉందా? బిజెపి మహిళా నేతలంతా మూకుమ్మడిగా స్పందించారు. మహిళల మీద వరుస దారుణాలు, అమానుషాలు, అవమానాలు, అనాగరిక అఘాయిత్యాలతో దేశం అట్టుడుకుతున్నా వీరు నోరు పెగల్చలేదు. ఇవేవీ వారి జఢ హృదయాలను కదిలించలేకపోయాయి. కానీ అసలు విసిరాడో లేదో తెలీని 'కిస్' ఎంతగా కదిలించింది?! సరే! బిజెపి మహిళా ఎంపీల ఆరోపణల ప్రకారం... అతడు కిస్ విసిరాడనే కొద్దిసేపు అనుకుందాం. ఎవరికీ కనబడని ఆ కిస్ ఎగురుతూ బిజెపి ఎమ్పి స్మృతి ఇరానీనే తాకిందనీ అనుకుందాం.

విసిరాడో లేదో తెలీని ఫ్లయింగ్ కిస్‌కే అంతగా తల్లడిల్లిపోయిన ఇరానీకి, ఆ 22 మంది బిజెపి మహిళా మంత్రులు, ఎంపీలకు దేశంలోని ఆడబిడ్డలెవ్వరూ ఆడోళ్ల లాగా కనబడడంలేదా? వారి ఆర్తనాదాలు, గావుకేకలు, అరణ్య రోదనలు వినబడడం లేదా?

కనబడని కిస్‌పై ఇంత తీవ్రంగా స్పందించి, స్పీకర్‌కు ఫిర్యాదులు చేసిన వీరికి-మణిపూర్‌లో యువతుల, అమ్మల, పసిపిల్లల హాహాకారాలు, ఆర్తనాదాలు ఎందుకు వినబడవు? అనాగరిక అల్లరి మూకల మత ఉన్మాదం, తలలు నరుకుతున్న కిరాతకాలు ఎందుకు కనబడవు?

అక్కడ అమ్మలను, ఆడబిడ్డలను వివస్త్రలను చేసి, శరీరాన్ని హింసిస్తూ ఊరంతా ఊరేగించిన దారుణ ఘటనలు వీరి రాతి గుండెను ఎందుకు మెలిపెట్టవు? మణిపూర్ యూనివర్సిటీ లోకి జొరబడి, విద్యార్థినుల బాత్‌రూమ్స్‌లోకి దూరి, కత్తులు, ఇనపరాడ్లు, తుపాకులతో వీరంగం వేసిన మూకల ఆగడలపై వారెందుకు మాట్లాడరు? ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థినుల హాస్టల్స్‌లోనూ అసభ్యంగా ఈ కాషాయ మూకలు వీరంగం వేశాయి. ఇవేవీ ఎన్నడూ వారికి కనబడలేదేమి? ఆ బాధిత మహిళల మాదిరి ఈ మహిళా నేతల రక్తం ఎరుపు రంగు కాదా?

కిస్సు కిస్సంటూ కస్సుబుస్సుమంటున్న ఆ కాషాయ మహిళా దళానికి-ఎర్రకోట ఎదుటే నిలబడి, న్యాయం కోసం చేయిచాచి వేడుకుంటున్న మహిళా రెజ్లర్ల వేదన ఎందుకు కనిపించదు? తమ కూతుళ్ల వయస్సున్న బిడ్డలను, మైనర్లను శారీరకంగా వేధించిన బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌సింగ్‌ను వారు ఎందుకు సమర్థిస్తారు? బ్రిజ్‌భూషణ్ తమ శరీరాలపై వికృతంగా చేతులు వేసి వేధించాడని తల్లిదండ్రులతో సహా వచ్చి సిగ్గు విడిచి, నడివీధిలో చెప్పుకున్న మహిళా మల్లయోధుల కన్నీటి ఆక్రందన ఈ కాషాయ మహిళల మనసును ఎందుకు తాకదు?

దేవాలయ గర్భగుడిలో ఉన్మాద మూకల చేతిలో అత్యాచారానికి, హత్యకూ గురైన పసిబిడ్డ ఆసీఫా నుంచి, ఉన్మాద గుంపు కిరాతకానికి బలైన బిల్కిస్ బానో వరకు ఎందరో మహిళల ఆక్రందనలు వీరికి ఎందుకు పట్టవు?

జనం మెదళ్లలోకి మత, కుల, తెగ ఉన్మాదాన్ని ఎక్కించి, ఆ ఉరవడిలో ఓట్లు దండుకుంటున్న నీతిలేని పార్టీ కదా వారిది. అందుకే వారి మెదళ్లు మొద్దుబారి ఉంటాయి. ఎలాంటి దురాగతాలకూ అవి చలించవు. కానీ... ప్రజల మధ్య చిచ్చు రగల్చడం కోసం, తీవ్ర వివాదాలు సృష్టించడం కోసం మాత్రం వీళ్ల నోళ్లు తెరుస్తారు. ఉపన్యాసాలతో ఊగిపోతారు. కోపంతో రగిలిపోతారు. అబద్ధమే ఆశ్చర్యపోయేలా, అవమానమే సిగ్గుపడేలా రంకెలు వేస్తారు. మణిపూర్ మారణ కాండపై ప్రధాని మౌనం వీడాలని సీరియస్ చర్చ జరుగుతున్న సమయంలో కిస్ పేరుతో సభను తుస్సుమనిపించడానికి కాషాయ మహిళా నేతలు కదలడాన్ని ఆ కోణంలోంచే చూడాలి మరి.

తమ నాయకుడిని రాహుల్ గాంధీ - 'రావణుడు' అన్నందుకు కూడా ఈ ఎంపీలు అంతెత్తున లేచారు. నిజానికి రాహుల్ గాంధీ తప్పు చేశారు. మోడీతో పోల్చి రావణుడిని అవమానించారు. రావణుడికి మహిళలంటే గౌరవం ఉంది. తన సోదరి ముక్కు చెవులు కోశారని కదా, అతడు అంత తీవ్రంగా స్పందించాడని రామాయణ కథ. మరి తమ దేశపు బిడ్డలు, సోదరిల వలువలు ఊడదీసి, భారతావని విలువను పాతాళానికి తొక్కేస్తూ, మూకలు చెలరేగిపోతుంటే కనీసం నోరు విప్పని మోడీకి, ఆ రావణుడికి పోలిక ఎక్కడ? ఈ కాషాయమూకలంతా విద్వేషం తలకెక్కిన జాంబీలు. వీళ్ల మతం పేరిట మత్తుమందును, మందుగుండును దేశమంతా వెదజల్లుతారు. ఆదమరిచి ఉంటే కళ్లముందే భారతావనిని తగలబెట్టేస్తారు. కనుక దేశం మేల్కోవాలి. జాగో భారత్ ... జాగో ..!

- ఎల్.శాంతి

సైన్స్ పేరుతో మనువాదుల అభూత కల్పనలు

కామన్ సెన్స్

డా॥ దేవరాజు మహారాజు

పురాణాలలో ఉంది అంటే జనం లోగడ ప్రతిదీ నమ్మేవారు. ఈ ఆధునిక కాలంలో ట్రెండ్ మారింది. సైన్స్ అని చెపితేనే నమ్ముతున్నారు. అందువల్ల ప్రతి విషయంలో లేని సైన్స్‌ను మనువాదులు బయటికి తీస్తున్నారు. దాన్ని చూపుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. అసలైతే సైన్స్ అని చెప్పినప్పుడు రుజువులు, నిరూపణలూ కావాలి! పిట్టకథలు చెప్పినట్లు చెపితే కుదరదు.

1. మనువాదులు ప్రచారం చేస్తున్న కొన్ని సూడోసైన్స్ విషయాలు చూద్దాం... దేవాలయాల్లో భక్తులు గంట కొట్టిన తరువాత ఆ గంట కింద మూడు నిముషాలు నిలబడితే శరీరంలోకి పాజిటివ్ ఎనర్జీ వస్తుందని, మనసు ప్రశాంతంగా ఉంటుందని, అందులో ఎంతో సైన్స్ ఉందని బ్రాహ్మణిజం ప్రచారం చేస్తోంది. గంటలు మామూలు ఇత్తడితో కాకుండా, ఇతర లోహాలు కూడా కలిపి, ఒక లోహ మిశ్రమంతో వాటిని తయారు చేస్తారు. ఈ గంటలు తయారు చేసేవారిని 'ఘంటాసాజ్' అని పిలుస్తారు. గంట కొట్టిన తర్వాత అది రెండు నిముషాల యాభై అయిదు సెకన్లపాటు ప్రకంపనల్ని విడుదల చేయాలంటే - అలా చేసే విధంగా ఈ గంటల కార్మికులు లోహాల నిష్పత్తిని ఏర్పాటు చేసుకుంటారని, అందుకు కొంత సాంకేతిక పరిజ్ఞానం అవసరమనీ చెపుతారు. ఇవన్నీ నిజమే కానీ... ఆ ప్రకంపనలు ఆగిపోయే వరకు ఆ గంట కిందే నిలబడితే వెలువడే ఎనర్జీకి కొలమానం లేదు. వెలువడుతుందన్న దానికి రుజువు లేదు. ఆ పాజిటివ్ ఎనర్జీ శరీరానికి ఏవిధంగా ఉపయోగపడుతుందీ అన్నదానికీ నిరూపణ లేదు. గుడులకు భక్తులు తగ్గిపోతున్నారనీ, ఆ వచ్చిన కొందరు గుళ్ళలోంచి త్వరత్వరగా వెళ్ళిపోతున్నారని బ్రాహ్మణవాదులకు భయం పట్టుకున్నట్టుగా ఉంది. అంతే! అలాంటి ప్రకంపనాల ప్రభావం శరీరం మీద ఎలా ఉంది? మానసికంగా కానీ, ఆరోగ్యపరంగా కానీ ఎలాంటి మేలు జరుగుతుంది- అనేది ప్రాయోగికంగా చూపాలి. చూపలేకపోతే అది ఉట్టి గ్యాసే...

2. అలాంటిదే ఆరా గురించి ఓ కథ అల్లి ప్రచారం చేస్తున్నారు. 'ఆరా' అంటే మనిషి తల చుట్టూ ఉంటుందని భావించే కాంతి పుంజం - తేజస్సు. చిత్రాలలో హిందూ దేవతల తలల చుట్టూ గుండ్రంగా కాంతి పుంజం - వెలుగు ఉన్నట్టు చిత్రకారులు చిత్రిస్తారు. అదే ఆరా. అలాంటి ఆరా మనుషులకు కూడా ఉంటుందని మైసూరు దత్తపీఠం దత్త విజయానంద తీర్థ స్వామీజీ ఒక వీడియోలో సందేశం ఇచ్చారు. విదేశీయులతో కలిసి ఓ ఇరవై మందిని తీసుకుని ఆయన గోశాల దగ్గరికి వెళ్ళారట. వీరితో పాటు ఒక డాక్టర్ను ఒక సైంటిస్టును కూడా తీసుకుని వెళ్ళారట. వీళ్ళు ఆరాను కొలిచే పరికరాలు కూడా తీసుకుని వెళ్ళారట. విషయమేమంటే మొదట పరీక్షించినప్పుడు ఆరా లేని వాళ్ళకు, గోప్రదక్షిణ చేసి రాగానే ఆరా పెరిగిందట. దేశీయ గోవుల ప్రదక్షిణ హిందూ ధర్మానికి అవసరం అని ఆయన చెప్పారు. గోపూజ, గో సన్నిధి, గో ప్రదక్షిణ, గో సంరక్షణను ప్రమోట్ చేయడం కోసం ఆ స్వాములు అల్లిన కట్టుకథ అని తెలుస్తూనే ఉంది.



ఆధ్యాత్మికత, అనుష్టానం వంటి బ్రాహ్మణిజానికి సంబంధించిన గాలి కబుర్లు చెప్పి జనాన్ని మోసం చేయడం తప్ప, వీరు, వీరి ఆరా, గోప్రదక్షిణ వాస్తవంగా దేనికి ఉపయోగమో రుజువు చేయాలి. ఇందులో డాక్టరు, సైంటిస్టుల ప్రసక్తి తెచ్చారు. ఎందుకంటే సైన్సు - సాంకేతిక పరికరాలూ అంటేనే జనం నమ్ముతారు గనక! ఊరికే చెప్పడం వల్ల లాభం లేదు. ఆ వీడియోలోనే ఆరాను ఎలా కొలిచారో కూడా చూపించాల్సింది. ఆ ఆరా ఎవరికి ఏ విధంగా ఉపయోగపడిందో కూడా ప్రత్యక్షంగా జనానికి చూపించాల్సింది కదా? ఇలా సైన్సు పేరును తమ అంధ విశ్వాసాల వ్యాప్తికి వాడుకోవడం దుర్మార్గమైన పని. వివేకమున్న అధికారులు, ప్రభుత్వాధినేతలు ఉంటే... ఇలాంటి వారిని సత్వరమే అరెస్ట్ చేసి జైల్లో పెట్టేవారు. కానీ, ఈ దేశంలో అలాంటి పని జరగదు. ఎందుకంటే ప్రభుత్వాలే గుడ్డి నమ్మకాల్లో కళ్ళు మూసుకుని ఉన్నాయి కాబట్టి! గుళ్ళు గోపురాల కట్టడాలకు ప్రజాధనం వృథా చేస్తుంటాయి కాబట్టి! కనిపించే ప్రజల అవసరాల కంటే, వీరికి కనపడని దేవుడికి కట్టడాలు కట్టడం కావాలి కాబట్టి! శతాబ్దాలుగా యజ్ఞయాగాల పేరుతో గోవుల్ని బలి ఇచ్చిన విషయం చెప్పుకోరెందుకూ? తమ పూర్వీకులు చేసిన తప్పిదాల గూర్చి విచారించరెందుకూ? మనోభావాలు దెబ్బతిన్నాయని గగ్గోలు పెట్టే మూర్ఖులంతా తమ మనోభావాలు తక్షణం మార్చుకోవాలి. ఎందుకంటే వాస్తవాలు, నిజాలు ఎప్పుడూ అలాగే ఉంటాయి.

3. ఒక పరిశోధనా సంస్థ బయట కొందరు బ్రాహ్మణార్యులు తచ్చాడుతూ కనిపించారు. గేటు దగ్గర సెక్యూరిటీ వాళ్ళకు మాయమాటలు చెప్పి - లోపలికి వెళ్ళి వరండాలో కూర్చున్నారు. వాళ్ళను గమనించిన ఓ పరిశోధకుడు 'పాపం! ఏమిటో వీరి బాధ' అనుకుని మాట్లాడించాడు.

'ఏమిటండీ! మీరు ఎవరిని కలవాలి?' అని అడిగాడు.

"అబ్బే ఏం లేదండి. లోపల మనవాళ్ళు పరిశోధనలు చేస్తున్నారు కదండీ! వారేదైనా విషయం కనిపెట్టి ప్రకటించగానే-మేం వెళ్ళి మన పురాణాల్ని తిరగేస్తామండీ అంతే!" అన్నాడు.

'అంతేనా? అంతకన్నా మీరు ఎక్కువే చేస్తారు! ఎన్నిసార్లు చూడలేదూ? ఇప్పుడిక్కడ మేం కనిపెట్టింది చెపితే - అది తీసుకుని మీరు బయటికి వెళతారు. ఫలానా అంశం మా పూర్వీకులు మా పురాణాలలో ఎప్పుడో రాసిపెట్టారు అని టముకు వేస్తారు.'

ఔన్నత్యం పూర్వకాలం నుండి ఎలా ఉందో - అది చెపుతామన్నమాట!"

'చెపుతారు. బాగానే ఉంది గానీ, మేం వైజ్ఞానికంగా కనుగొని చెప్పిన దానికీ, మీరు ఉత్తుత్తిగా పుట్టించి చెప్పిన దానికి పొంతన ఉండదు. మీరు చెప్పేదానికి సరైన వివరణలు, రుజువులూ ఉండవు. ఇంకా ఎందుకు వృథా ప్రయాస?

"వృథా ప్రయాస ఎలా అవుతుందండీ? మమ్మల్ని నమ్మేవాళ్ళు కూడా దేశవ్యాప్తంగా ఉన్నారు. మీరు చెప్పేది అర్థం చేసుకోవాలంటే ఆ విషయంలో కొంత పరిజ్ఞానం ఉండాలి. మేం చెప్పేది నమ్మాలంటే ఏదీ అవసరం లేదు. చెప్పింది చెప్పినట్టు గుడ్డిగా నమ్మితే చాలు. అయినా బాగోగులు ఆలోచించి చెప్పడానికి మేం ఉన్నాం గదండీ? సామాన్యులు ఎందుకండీ ఆలోచించడం?"

'చాలు.. చాలు... దేశానికి మీరు చేసిన నష్టం చాలా ఉంది. మీరేం చెప్పినా ఏ పురాణం ప్రసక్తి తెచ్చినా జనం ఎవరూ నమ్మరు. రుజువులు, సాక్ష్యాలు చూపితేనే నమ్ముతారు. మా పరిశోధనకు అన్ని ఆధారాలు, రుజువులూ ఉన్నాయి కాబట్టి, ప్రజలు నమ్ముతున్నారు. వారికి మా మీద విశ్వాసం ఉంది. మూఢ విశ్వాసాలు వ్యాప్తి చేసే మీ మీదేలేదు. మేం ఏం కనిపెడతామో కనుక్కుని, దాన్ని మీ ఖాతాలో అక్రమంగా వేసుకోవాలని 'గోతికాడి నక్కల్లాగ' మీరు ఎదురు చూస్తున్నారు. వెళ్ళండి బయటికి - పొరపాటున కూడా మిమ్మల్ని లోపలకి రానివ్వొద్దని మా సెక్యూరిటీ డిపార్టుమెంటు వారికి గట్టిగా చెపుతాను.

"అయ్యా! అంత పని చేయకండయ్యా ...

'స్వంత బుర్రలేదు. స్వంత ఆలోచన లేదు. అన్నీ ఇతరుల నుండి కాపీ కొట్టి గొప్పలు చెప్పుకోవడమే కదా మీరు చేసే పనీ? జనం ఆలోచిస్తున్నారు. ఇప్పుడు మీ సొళ్ళు కబుర్లు పిచ్చివాగుడూ ఎవరు వింటారూ? వినివి స్తోందా? పదండి! మళ్ళీ రాకండి!! చెపుతున్నది మీకే - మీ అబద్దాల ఫ్యాక్టరీ ఇక బంద్!'

4. సైన్స్ చుట్టూ, సైన్స్ పరిశోధనా సంస్థల చుట్టూ తిరిగిన ఒక విష ప్రచారం ఇలా ఉంది. శ్రీహరికోట లోని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన చంద్రయాన్-3 ...2023 జులై 14వ తేదీన సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి దిగ్విజయంగా ప్రయోగించబడింది. అది 23 ఆగస్టు 2023న అంటే 40 రోజుల తర్వాత చంద్రుడి మీదికి చేరుతుందని అంచనా. ఇది వాస్తవం! కానీ, దీని ఆధారంగా వారం రోజులకే అంటే 20 జులై నాటికే చంద్రయాన్‌పై మనువాద బ్రాహ్మణిజ కాషాయ మూకలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అదేమిటంటే... అంతరిక్ష నౌక చంద్రుడి మీదికి చేరినట్టూ, అక్కడి నుండి అది కొన్ని ఫొటోలు పంపినట్టు (మార్ఫింగ్ చేసిన) ఆ ఫొటోలో కొద్ది దూరంలో ఒక హిందూ దేవాలయం కనిపించినట్టూ పోస్ట్‌లు సృష్టించారు. "చంద్రుడిపై హిందువుల గుడి-చంద్రయాన్-3 నుండి విడుదలైన ఫొటో" అని దానికి హెడ్డింగ్ కూడా! ఆ పోస్ట్ కింద జైశ్రీరామ్ అనీ, ఇది హిందువుల పవర్ అని కొందరు కామెంట్లు కూడా రాశారు. హిందువులే కాదు, దేశమే తలదించుకునేంత ఫేక్ ఫొటోల ప్రదర్శన అవసరమా? వీళ్ళు ఈ సమాజాన్ని ఎటు తీసుకుపోతున్నారోనని భయంగా ఉంది. ముఖ్యంగా యువతీ యువకులు ఇలాంటి అసత్యాల్ని గుర్తుపట్టి జాగ్రత్తగా ఉండటంతో పాటు, ఎండగడుతూ ఉండటం అవసరం!

/వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత,
విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్ /

మీ వ్యాసాలను
పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

నెదర్లాండ్స్‌ను స్పెయిన్ నిలువరించేనా..?

- ఫిఫా మహిళల ప్రపంచకప్

సిడ్నీ: ఫిఫా మహిళల ప్రపంచకప్ క్వార్టర్‌ఫైనల్ పోటీలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. గ్రూప్-ఇ టాపర్ నెదర్లాండ్స్ జట్టు గ్రూప్-సిలో 2వ స్థానంలో నిలిచిన స్పెయిన్‌తో తలపడనుంది. నెదర్లాండ్స్ జట్టు గ్రూప్ లీగ్ పోటీల్లో 9గోల్స్ చేసి కేవలం ఒక్క గోల్‌ను మాత్రమే ప్రత్యర్థికి సమర్పించుకుంది. ఇక స్పెయిన్ జట్టు 8గోల్స్ కొట్టినా.. 4గోల్స్ ప్రత్యర్థి జట్లకు సమర్పించుకుంది. ప్రి క్వార్టర్స్‌లో నెదర్లాండ్స్ జట్టు 2-0గోల్స్ తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తుచేయగా.. స్పెయిన్ జట్టు ఏకంగా 5-1గోల్స్ తేడాతో స్విట్జర్లాండ్స్‌ను ఓడించి క్వార్టర్స్‌ఫైనల్‌కు చేరింది. లీగ్ దశలో అంతగా రాణించని స్పెయిన్ జట్టు నాకౌట్ మ్యాచ్‌లో 5గోల్స్‌తో మెరవడం విశేషం. నేడు జరిగే మరో మ్యాచ్‌లో జపాన్ జట్టు స్వీడన్‌తో తలపడనుంది. ప్రి క్వార్టర్స్‌లో స్వీడన్ జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ అమెరికాపై పెనాల్టీ షూటౌట్‌లో 5-4గోల్స్‌తో గెలుపొందగా.. జపాన్ జట్టు 3-1గోల్స్ తేడాతో నార్వేను చిత్తుచేసి క్వార్టర్‌ఫైనల్‌కు చేరింది. శనివారం జరిగే క్వార్టర్‌ఫైనల్లో ఆస్ట్రేలియా జట్టు ఫ్రాన్స్‌తో, ఇంగ్లండ్ జట్టు కొలంబియాతో తలపడనున్నాయి.

పింఛన్ నిధులు ప్రచారానికి!

- మోడీ ప్రభుత్వ నిర్వాకం
- ఆయుష్మాన్ భారత్‌లోనూ అవకతవకలు
- నిగ్గు తేల్చిన కాగ్

న్యూఢిల్లీ : వృద్ధాప్య పింఛన్ల కోసం కేటాయించిన నిధులను నరేంద్ర మోడీ ప్రభుత్వం దారి మళ్లిస్తోంది. పోనీ ఆ నిధులను వేరే ఇతర ప్రజోపయోగ పథకాలకు ఖర్చు చేస్తున్నారా అంటే అదీ లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం ఈ సొమ్మును ఖర్చు చేస్తున్నారట. ఇదేదో ప్రతిపక్షాలో, గిట్టని వారో చేసిన ఆరోపణ కాదు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పనితీరుపై లోక్‌సభకు సమర్పించిన ఆడిట్ నివేదికలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) ఈ విషయాన్ని వేలెత్తి చూపింది. వృద్ధాప్య పెన్షన్లు సహా జాతీయ సామాజిక సహాయ కార్యక్రమాల (ఎన్‌ఎస్‌ఏపీ) కోసం ఖర్చు చేయాల్సిన డబ్బును కూడా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రచార ఆర్భాటాలకు వెచ్చిస్తోందని కాగ్ తన నివేదికలో తెలియజేసింది.

'వివిధ ఎన్‌ఎస్‌ఏపీ ఉప పథకాల కింద పెన్షన్ చెల్లింపుల కోసం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ కేటాయింపులను ఉద్దేశించారు. అయితే ఈ నిధులను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ దారి మళ్లించినట్లు మా ఆడిట్‌లో తేలింది' అని కాగ్ వివరించింది. గ్రామీణాభివృద్ధి శాఖ తన కార్యక్రమాలు, పథకాలకు ప్రచారం కల్పించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలలో హోర్డింగులు ఏర్పాటు చేసింది. ఇందుకోసం 2017 జూన్‌లో రూ.39.15 లక్షలు, అదే సంవత్సరం ఆగస్టులో రూ.2.44 కోట్లు మంజూరు చేసింది. గ్రామ సమృద్ధి, స్వచ్ఛ భారత్ సహా పలు పథకాల ప్రచారానికి ఈ నిధులను వెచ్చించారు. సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా ఖర్చు చేసిందేమో ఎన్‌ఎస్‌ఏపీ కార్యక్రమాలకు కేటాయించిన నిధులు. కానీ ప్రచారం కల్పించిన పథకాల జాబితాలో ఆ కార్యక్రమాల ఊసే లేదు. మరోవైపు ఎన్‌ఎస్‌ఏపీ కింద సమాచారం, విద్య, కమ్యూనికేషన్ కార్యకలాపాల కోసం కేటాయించిన రూ.2.83 కోట్లను మంత్రిత్వ శాఖలోని ఇతర పథకాలకు మళ్లించడంతో ఆయా కార్యకలాపాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించలేకపోయారు.

ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఒడిశా, జమ్మూకాశ్మీర్, బీహార్, గోవా రాష్ట్రాలకు అదనంగా రూ.57.45 కోట్లను మళ్లించారని కూడా కాగ్ తెలిపింది. ఉదాహరణకు ఐజీఎన్‌ఓఏపీఈఎస్ కింద రూ.42.93 కోట్ల కేంద్ర, రాష్ట్రాల వాటాను 2018-19లో ఐజీఎన్‌డీపీఎస్ కింద పింఛన్ల చెల్లింపుల కోసం బీహార్‌కు మళ్లించారు. అదే విధంగా రాజస్థాన్‌లో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 12,347 లబ్ధిదారులకు సంబంధించిన నిధులను దారిద్ర్యరేఖకు దిగువనున్న వారు, ఆస్థా కార్డుదారుల ఎల్‌ఐసీ బీమా ప్రీమియంల చెల్లింపుల కోసం వినియోగించారు.

CAG
Comptroller and Auditor General

ఆయుష్మాన్ భారత్‌లో...

తమిళనాడులో ఆయుష్మాన్ భారత్-పీఎం జన్ ఆరోగ్య యోజన (ఏబీ-పీఎంజేఏవై) పథకం కింద నమోదైన 1,285 మంది లబ్ధిదారులను '000000000000' ఆధార్ నెంబర్‌తో అనుసంధానం చేశారన్న విషయం మీకు తెలుసా? పోనీ ఈ పథకంలో చేర్చిన 43,187 కుటుంబాలలో సభ్యుల సంఖ్య 11 నుండి 200 వరకూ ఉన్న విషయమైనా తెలుసా? పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో కాగ్ ఈ కుటుంబాల సమాచారాన్ని విశ్లేషించగా అసలు విషయం బయటపడింది. 'కుటుంబంలో ఇలా అవాస్తవ సంఖ్యలో సభ్యులు ఉండడాన్ని గమనిస్తే లబ్ధిదారుల నమోదు ప్రక్రియలో సరైన పద్ధతులు పాటించలేదని అర్థమవుతుంది. అదీకాక మార్గదర్శకాలలో కుటుంబానికి స్పష్టమైన నిర్వచనం ఇవ్వకపోవడాన్ని కూడా లబ్ధిదారులు అవకాశంగా తీసుకున్నారు' అని కాగ్ తెలిపింది. మరీ ఆశ్చర్యకరమైన విషయమేమంటే ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన రోగి, అదే సమయంలో వేర్వేరు ఆస్పత్రులలో చేరాడు. ఇది ఎలా సాధ్యం? పైగా ఓ ఆస్పత్రిలో పడకల సంఖ్య కంటే చేరిన రోగుల సంఖ్యే ఎక్కువగా నమోదైంది.

లబ్ధిదారుల నమోదులో పొరబాటు జరిగిన మాట నిజమేనని జాతీయ ఆరోగ్య సంస్థ అంగీకరించింది. సమాచారంలో వ్యత్యాసాలను ఎప్పటికప్పుడు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల దృష్టికి తెచ్చామని తెలిపింది. అయితే ప్రజారోగ్యం అనేది రాష్ట్రానికి సంబంధించిన అంశం కాబట్టి అంతిమ నిర్ణయం తీసుకునేది వారేనని స్పష్టం చేసింది. లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్రాలు తమ సొంత ఐటీ వేదికలను ఉపయోగించుకుంటాయని చెప్పింది.

ఇదిలావుంటే ఏడున్నర లక్షల మంది లబ్ధిదారులను ఒకే ఫోన్ నెంబర్ '9999999999'తో అనుసంధానం చేశారు. పైగా దానిలో పది అంకెలు ఉన్నాయి. దీనికి ఆరోగ్య సంస్థ వివరణ ఇస్తూ పథకం ప్రారంభంలో లబ్ధిదారులను గుర్తించే సమయంలో మొబైల్ నెంబర్ ఇవ్వడాన్ని తప్పనిసరి చేయలేదని, దీంతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపే వారు పది అంకెల నెంబరును నమోదు చేశారని తెలిపింది.

ఈనాడుపై పరువు నష్టం కేసు

విచారణకు కోర్టు అంగీకారం

గుంటూరు : ఈనాడు తెలుగు దినపత్రికపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పరువు నష్టం కేసును విచారించడానికి మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి సిహెచ్. రాజగోపాలరావు అంగీకరించారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి గురువారం నాడు ఇక్కడ విలేకరులకు వెల్లడించారు. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సిఐడి)పై ఈనాడు ప్రచురించిన కథనానికి వ్యతిరేకంగా ప్రభుత్వం ఈ కేసు వేసినట్లు చెప్పారు. ఈనాడులో ఏప్రిల్ 13, 2023న 'మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సిబిఐ కుట్ర' అనే శీర్షికతో "పరువు నష్టం కలిగించే వార్త"ని ప్రసారం చేసిందని అన్నారు.

మార్గదర్శి ఉద్యోగులు చట్టాలను ఉల్లంఘించినందున వారిని సిఐడి అరెస్టు చేసిందని, అయితే ఈ అరెస్టులపై ఈనాడు దినపత్రిక స్పందిస్తూ "పరువు నష్టం కలిగించే, అవమానకరమైన విషపూరితమైన కథనాన్ని" ప్రచురించిందని విమర్శించారు.

"మేము ఈనాడుపై క్రిమినల్ పరువు నష్టం కేసు పెట్టాము. దానిని కోర్టు అంగీకరించింది. సిఐడి పరువు తీశారని కోర్టుకు తెలియజేశాం, ఆ దినపత్రికపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాం' అని చెప్పారు. ఈ కేసులో నిందితులుగా చెరుకూరి రామోజీరావు, చెరుకూరి కిరణ్, చెరుకూరి శైలజా కిరణ్, ఎం. నాగేశ్వరరావు, నన్నపనేని విశ్వప్రసాద్, నరసింహారెడ్డి, కనపర్తి శ్రీనివాస్‌లను కోర్టు సమన్లు జారీ చేసిందని సుధాకర్ రెడ్డి తెలిపారు.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదు కార్యాలయం చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గనపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013
ఇప్పటికే పది ఎలక్ట్రిక్ ఆటోలను ఆర్‌కె బీచ్ నుంచి సాగర్ నగర్ వరకూ ఉచితంగా ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ డ్రైవర్లకు రూ.14 వేలకుపైగా జీతాన్ని ప్రభుత్వం నిర్ణయించింది. సాగర తీరం వెంబడి అటవీ శాఖ భూమి అధికంగా ఉండడంతో 'గ్రీన్ ఆర్మీ' పేరుతో 25 మందిని సాగర తీరం వెంబడి విధులకు వేసింది. ఇటీవలే వీరిని రిక్రూట్‌మెంట్ చేసి నెలకు రూ.18 వేల జీతం ఒక్కొక్కరికీ ఇస్తోంది. బీచ్ రోడ్డుకు ఇరువైపులా డివైడర్లపై మొక్కలను వీరు పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వం మరోవైపు అనేక ప్రాజెక్టులనూ చకచకా చేపట్టింది. హనుమంతవాక జంక్షన్ నుంచి జోడుగుళ్లపాలెం వెళ్లే 50 అడుగుల రహదారిని 80 అడుగులకు విస్తరించే పనులు మొదలయ్యాయి. క్యాపిటల్ ఏరియా డవలప్‌మెంట్‌గా అధికారులు కొంతమంది దీన్ని పేర్కొంటున్నారు. పిఎం పాలెం హైవే నుంచి నేరుగా ఐటి రుషికొండ జంక్షన్ వరకూ రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

పెద్దలకదలికలు

రుషికొండపై మొక్కలు, చెట్లు, గతంలో ఉన్న హోటళ్లను వైసిపి సర్కారు పడగొట్టేసి కొత్త నిర్మాణాలను చేపడుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఇక్కడ రెండు భారీ భవంతులు సిద్ధమయ్యాయి. జులై 30న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా ఈ ప్రాంతాన్ని రహస్యంగా సందర్శించి వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఆనందపురం మండలం తర్లువాడ కొండపైకి వైపిపి సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి రహస్యంగా ఈ నెల 5న వెళ్లి, రెండు గంటల పాటు పరిశీలించి వెళ్లారు. మరోవైపు భీమునిపట్నం, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో పెద్ద ఎత్తున ల్యాండ్ పూలింగ్‌కు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. భీమునిపట్నం మండలం నేరెళ్లవలసలో 31 ఎకరాలను సమీకరిస్తున్నట్లు వారు చెబుతున్నారు. ఆనందపురం మండలంలో ఇప్పటికే ల్యాండ్ పూలింగ్ మొదలైంది. రుషికొండపై రాజధాని కార్యాలయాలు ఉంటాయన్న చర్చ తాజాగా జరుగుతోంది.

సెప్టెంబరు నుంచి ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ

- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రజలకు పోషకాహారాన్ని అందించే ఉద్దేశంతో సెప్టెంబరు నుంచి ప్రతి జిల్లాలో ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. గురువారం విజయవాడలోని పౌరసరఫరాలశాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫోర్టిఫైడ్ బియ్యాన్ని పిడిఎస్, ఎండిఎం, ఐసిడిఎస్ ద్వారా అందించనున్నట్లు పేర్కొన్నారు. దేశంలో ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని తెలిపారు. త్వరలో రేషన్ దుకాణాల్లో ఫోర్టిఫైడ్ కెర్నల్స్ కలిపిన గోధుమ పిండి అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ప్లాస్టిక్ బియ్యం అని వస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఫోర్టిఫైడ్ బియ్యం గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఫోర్టిఫైడ్ బియ్యంపై అవగాహన పెంచడానికి ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధుతో ప్రచారం నిర్వహించనున్నామన్నారు. రానున్న రబీ సీజన్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ధాన్యం సేకరించిన వారం రోజుల్లోనే రైతులకు నగదు జమచేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాలశాఖ కమిషనరు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

అదరగొట్టిన ఎల్ఐసి

- లాభాల్లో 1,299 శాతం వృద్ధి
- క్యూ4లో రూ.9,544 కోట్లుగా నమోదు
- సగానికి తగ్గిన మొండి బాకీలు

హైదరాబాద్ : దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) బంఫర్ ఫలితాలను సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 13 రెట్లు లేదా 1,299 శాతం వృద్ధితో రూ.9,544 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.683 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ1లో సంస్థ నికర ప్రీమియం ఆదాయం యథాతథంగా రూ.98,363 కోట్లుగా చోటు చేసుకుందని రెగ్యూలేటరీ సంస్థలకు ఇచ్చిన సమాచారంలో ఎల్ఐసి తెలిపింది. 2023 జూన్ ముగింపు నాటికి సంస్థ స్థూల నిరర్థక ఆస్తులు 2.48 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే కాలానికి 5.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. కాగా.. నికర నిరర్థక ఆస్తులు శూన్యంగా ఉన్నాయి. 2023-24 ఏప్రిల్ - జూన్ కాలంలో పెట్టుబడులపై రూ.90,309 కోట్ల ఆదాయాన్ని సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.69,570 కోట్ల ఆదాయం నమోదయ్యింది. క్రితం క్యూ1లో 32,16,301 కొత్త వ్యక్తిగత పాలసీలను విక్రయించింది. 2022 ఇదే జూన్ త్రైమాసికంలో 36,81,764 పాలసీల అమ్మకాలు చేసింది.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పుతాం

- దోషులను శిక్షించడానికి సాధ్యమైనదంతా చేశాం
- లోక్‌సభలో ప్రధాని మోడీ



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్‌లో త్వరలో శాంతిని నెలకొల్పుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ సుదీర్ఘంగా 2.13 గంటల పాటు మాట్లాడారు. మణిపూర్‌లో మారణకాండకు బాధ్యత వహించడానికి బదులు ప్రతిపక్షాలపై దాడికే ఆయన సమయాన్నంతా వెచ్చించారు. 'ఈశాన్య రాష్ట్రాల భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి కాంగ్రెస్ ఎన్నడూ ప్రయత్నించలేదు. నేను 50 సార్లు సందర్శించాను. మణిపూర్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో మహాత్మాగాంధీ చిత్రపటాన్ని అనుమతించనప్పుడు ఎవరి ప్రభుత్వం ఉంది, పాఠశాలల్లో జాతీయ గీతాన్ని అనుమతించకూడదని నిర్ణయం తీసుకున్నప్పుడు మణిపూర్‌లో ఎవరి ప్రభుత్వం ఉంది?... వారి (ప్రతిపక్ష) బాధ సెలెక్టివ్. వారు రాజకీయాలకు అతీతంగా ఆలోచించలేరు... నిందితులను శిక్షించి రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేయింబవళ్లు శ్రమిస్తున్నాయి. మణిపూర్ ప్రజలకు దేశం మొత్తం అండగా ఉంటుందని నేను వారికి భరోసా ఇవ్వాలనుకుంటున్నాను. దోషులను శిక్షించడానికి ప్రభుత్వం సాధ్యమైనదంతా చేస్తుంది. త్వరలో శాంతి నెలకొంటుందని మణిపూర్ ప్రజలకు భరోసా ఇస్తున్నాను. ఈశాన్య రాష్ట్రాల సమస్యలన్నింటికీ మూలం కాంగ్రెస్ మునుపటి విధానాల్లోనే ఉంది. ప్రపంచం భారతదేశాన్ని గౌరవిస్తుంది. ఎందుకంటే దేశంలోని ప్రజలు తమపై, దేశంపై నమ్మకం ఉంచడం ప్రారంభించారు. ప్రజల విశ్వాసాన్ని విచ్ఛిన్నం చేయవద్దు" అని మోడీ ఎప్పటిలానే తన వాగాడంబరాన్ని ప్రదర్శించారు.

ప్రతిపక్షాలు కేంద్రంపై పదేపదే అవిశ్వాసం పెట్టి అభాసుపాలవుతున్నాయని, వారి అవిశ్వాస తీర్మానాల వల్ల ప్రభుత్వంపై ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతోందని అన్నారు. ప్రతిపక్షం ప్రవేశపెట్టిన ఈ అవిశ్వాసం తమకు అదృష్టమేనన్న మోడీ, తాము మరోసారి అఖండ మెజార్టీతో అధికారంలోకి రావాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయని, అందుకే ఈ అవిశ్వాసం తీసుకొచ్చాయని అన్నారు. 2018లో ప్రవేశపెట్టిన అవిశ్వాసాన్ని మోడీ గుర్తు చేసుకున్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు అనేకసార్లు విశ్వాసం చూపించారని అన్నారు.

ప్రజలకు చేరువైన అభివృద్ధి ఫలాలు : నిర్మలా సీతారామన్

అవిశ్వాస తీర్మానంపై చర్చలో పాల్గొన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 1.14 గంటల పాటు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ఏకరవుపెట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో 'వస్తాయి, అందుతాయి' అని ప్రజలు ఎదురు చూసేవారని, ప్రస్తుతం 'వచ్చాయి. అందాయి' అని ప్రజలు అంటున్నారని తెలిపారు. మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక వంటి ప్రాంతాల నుంచి టమాటాలను సేకరించి, ఎన్‌సిసిఎఫ్, ఎన్ఎఎఫ్ఈడి వంటి సహకార సంస్థల ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రక్రియ జరుగుతున్నట్లు చెప్పారు. చాలా రాష్ట్రాల్లో హోల్‌సేల్ మార్కెట్లలో వీటి ధరలు తగ్గుముఖం పట్టడం ప్రారంభమైందన్నారు. ఆంక్షలు సడలించి నేపాల్ నుంచి టమాటాలను దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మణిపూర్, ఢిల్లీ, రాజస్థాన్, తదితర చోట్ల మహిళలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.

'అవిశ్వాస'మే ప్రధానిని సభకు రప్పించింది : అధిర్ రంజన్

అవిశ్వాస తీర్మానంపై చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి బిజెపిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా బుధవారం చేసిన 'క్విట్ ఇండియా' వ్యాఖ్యలను తిప్పికొట్టారు. కాషాయీకరణ క్విట్ ఇండియా అని స్పష్టంచేశారు. కాషాయీకరణ, పోలరైజేషన్, మతతత్వం భారత దేశం నుంచి వెళ్లిపోవాలన్నారు. అవిశ్వాస తీర్మానం చాలా శక్తిమంతమైనదని, ప్రధాన మంత్రిని పార్లమెంట్‌కు తీసుకొచ్చింది వ్యాఖ్యానించారు. అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని తాము అనుకోలేదన్నారు. ప్రధాని మోడీ పార్లమెంట్‌కు రావాలని, మణిపూర్ సమస్యపై మాట్లాడాలని మాత్రమే తాము డిమాండ్ చేశామన్నారు. ధృతరాష్ట్రుడు అంధుడు కాబట్టి ఆయన పాలనలో నిండు సభలో ద్రౌపదికి వస్త్రాపహరణం జరిగిందని, నేడు కూడా రాజు గుడ్డివాడిగా కూర్చున్నారని, మణిపూర్, హస్తినాపూర్ మధ్య తేడా ఏమీ లేదని మోడీని దుయ్యబట్టారు. దీంతో అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అభ్యంతరం తెలిపారు. అధిర్ రంజన్ క్షమాపణ చెప్పాలని, ఆయన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. స్పీకర్ ఓం బిర్లా వెంటనే స్పందిస్తూ, మోడీని ఉద్దేశించిన ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు. అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ, మణిపూర్ సమస్య కేవలం ఓ రాష్ట్రానికి పరిమితం కాదని, ఇది ఇప్పటికే అంతర్జాతీయ కోణాన్ని సంతరించుకుందని చెప్పారు. అందుకే ప్రధాన మంత్రి జోక్యం తప్పనిసరి అని అన్నారు.

లోక్‌సభలో అధిర్ రంజన్‌పై సస్పెన్షన్ వేటు

కాంగ్రెస్ లోక్‌సభ పక్షనేత అధిర్ రంజన్ చౌదరిని సస్పెండ్ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఇతర కేంద్ర మంత్రుల ప్రసంగానికి భంగం కలిగించారని సభ నుంచి కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరిని సస్పెండ్ చేయాలని పార్లమెంటు వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి తీర్మానాన్నిప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. ఈ అంశాన్ని ప్రివిలేజ్ కమిటీకి పంపించారు. ప్రివిలేజ్ కమిటీ రిపోర్టు వచ్చేంత వరకు ఆయనను సభకు రానీయకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేతను సస్పెండ్ చేయడం చరిత్రలో ఇదే తొలిసారి. అధిర్ రంజన్ చౌదరి స్పందిస్తూ "వాకౌట్ చేయవలసి వచ్చింది. ఎందుకంటే మణిపూర్ సమస్యపై ప్రధాని 'నిరవ్'గానే ఉన్నారు. కాబట్టి, కొత్త 'నీరవ్ మోడీ'ని చూసి ఏం లాభం అనుకున్నాను. దేశం మొత్తం తన వెంటే ఉందని ప్రధాని మోడీ చెబుతున్నా కాంగ్రెస్‌కు ఎందుకు భయపడుతున్నారు" అని ప్రశ్నించారు. మరోవైపు కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ ప్రివిలేజ్ నోటీసు ఇచ్చింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభను తప్పుతోవ పట్టించారని కాంగ్రెస్ విప్ మాణికం ఠాగూర్ నోటీసులు స్పీకర్‌కు అందజేశారు.

సభకు రాలేకపోవడానికి ప్రధానేమైనా దేవుడా? : ఖర్గే

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటులో గురువారం కూడా ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగాయి. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ సమస్యపై 167వ నిబంధన ప్రకారం రాజ్యసభలో చర్చించాలని కోరారు. చర్చ జరిగే సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభలో ఉండాలని కోరారు. మోడీ సభకు హాజరుకావాలనే డిమాండ్‌ను అధికార పక్ష సభ్యులు వ్యతిరేకించారు. దీంతో ఖర్గే బిజెపి ఎంపిలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. 'ప్రధాన మంత్రి వస్తే ఏమౌతుంది? ఆయనేమైనా దేవుడా? భగవంతుడేమీ కాదు కదా. సభకు రమ్మనండి' అని ఖర్గే అన్నారు. ఈ గందరగోళం నడుమ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. అంతకుముందు అధికార, ప్రతిపక్ష నేతలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకున్నారు. సభలో ప్రతిష్టంభనకు కారణం మీరంటే మీరని నినాదాలు చేశారు. రూల్ 267 ప్రకారం మణిపూర్ సమస్యపై చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన నోటీసులను రాజ్యసభ చైర్మన్ తోసిపుచ్చారు. అనంతరం ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు ఆందోళన మధ్యే ఫార్మసీ (సవరణ) బిల్లును చర్చ లేకుండా నిమిషంలోనే ఆమోదించారు. ఈ బిల్లును ఆగస్టు 7న లోక్‌సభ ఆమోదించింది.

తమిళనాడులో రూ. 515 కోట్లతో 'గోద్రెజ్'

చెన్నై : తమిళనాడులోని చెంగల్‌పట్టు జిల్లాలో రూ. 515 కోట్ల పెట్టుబడితో తయారీ యూనిట్‌ను గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (జిసిపిఎల్) ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు గురువారం తమిళనాడు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై గోద్రెజ్ సంతకం చేసింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం కె స్టాలిన్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. తిరుపోరూర్ సమీపంలో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీంతో 400 పైగా మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. ఉద్యోగుల్లో 50 శాతం మంది మహిళలను, ఎల్‌జిబిటిక్యూ నుంచి 5 శాతం మందిని, వికలాంగుల నుంచి 5 శాతం మందిని నియమించనున్నారు. ఈ మేరకు జిసిపిఎల్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ నిసాబా గోద్రెజ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

పట్టపగలే వ్యాపారవేత్త కిడ్నాప్ .. ఎమ్మెల్యే కుమారుడిపై కేసు

ముంబయి : పట్టపగలే ఓ వ్యాపార వేత్తను కిడ్నాప్ చేయడంతో పాటు అతనిపై దాడికి దిగినట్లు శివసేన (షిండే వర్గం) ఎమ్మెల్యే ప్రకాష్ సుర్వే కుమారుడు రాజ్ సుర్వేపై కేసు నమోదైంది. నిందితులను అదుపులోకి తీసుకుని, వ్యాపారవేత్తను రక్షించినట్లు పోలీసులు తెలిపారు. రాజ్ సుర్వే, ఆదిశక్తి ప్రై.లి మ్యూజిక్ కంపెనీ యజమాని మనోజ్ మిశ్రాలపై సుమారు 10 ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు వెల్లడించారు. బుధవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ముంబయి శివారులోని ఓ మ్యూజిక్ కంపెనీ సిఇఒ రాజ్ కుమార్ సింగ్ మనోజ్ మిశ్రాకు రూ.8కోట్లు అప్పుగా ఇచ్చారు. ఆ డబ్బు తిరిగి ఇవ్వకుండా స్థానిక శివసేన ఎమ్మెల్యే ప్రకాశ్ సర్వే అండతో మనోజ్ రాజ్‌కుమార్‌పై బెదిరింపులకు దిగినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం సుమారు 12 మంది వ్యక్తులు రాజ్‌కుమార్ ఆఫీసులోకి చొరబడి అతడిపై దాడి చేశారు. తుపాకీతో బెదిరించి బలవంతంగా కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. రాజ్ ఆఫీసులో పనిచేసే సిబ్బంది ఒకరు వెంటనే పోలీసులకు ఫోన్ చేసి సమాచారమిచ్చారు. అప్రమత్తమైన పోలీసులు కార్‌ను చేజ్ చేసి రాజ్‌కుమార్‌ను రక్షించారు. అయితే, అప్పటికే నిందితులు అక్కడి నుండి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు.

మరుభూమిలా నూహ్

- పదుల సంఖ్యలో నేలమట్టమైన భవనాలు
- సంఘ్ పరివార్ స్క్రిప్ట్ ప్రకారమే కూల్చివేతలు

నూహ్ నుంచి జె జగదీశ్వరరావు

హర్యానాలోని నూహ్‌లో ఇటీవల జరిగిన అల్లర్ల తరువాత ఆ ప్రాంతంలో కారుమబ్బులను చుట్టేసింది. హర్యానాలోని మేవాత్ షహీద్ హసన్ ఖాన్ ప్రభుత్వ వైద్య కళాశాలకు వెళ్లే నూహ్ రోడ్డుకు ఇరువైపులా భారీ బాంబు పేలుళ్లతో ధ్వంసమైన ఆ ప్రాంతం మరుభూమిని తలపిస్తోంది. పదుల సంఖ్యలో భవనాలు కూలిపోయాయి. భవనాల్లో మెడికల్ స్టోర్లు, ల్యాబ్‌లు ఉండేవి. వాటిపై బుల్డోజర్లు, భారీ ఆయుధాలు వారిపై పడ్డాయి. సంఘ్ పరివార్ స్క్రిప్ట్ ప్రకారం బిజెపి ప్రభుత్వం సాగించిన విధ్వంసానికి గుర్తుగా ఇళ్ల శిథిలాలు ఎటుచూసినా దర్శనమిస్తున్నాయి. ఈ విధ్వసక కుట్రలో సర్వం కోల్పోయిన బాధితుల్లో ఒకరైన నవాబ్ షేక్ దుఃఖం పట్టుకోలేక శిథిలాల మధ్య నిలబడి ఉన్నాడు. వీటిలో కొన్ని దుకాణాలు ఆయన భవనంలోనూ ఉన్నాయి. వైద్య కళాశాల సమీపంలోని మసీదు స్థలం కూడా నవాబు ఇచ్చినదే. రోగులు, సమ్మేళనాల కోసం విశ్రాంతి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి భూమిని అందించడానికి ఆయన స్వచ్ఛందంగా ముందుకొచ్చాడు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వచ్చిన వారు, అన్ని పత్రాలతో నిర్మించిన భవనాలను కూడా కూల్చివేశారని నవాబ్ తెలిపారు. అలాగే రెవెన్యూ అధికారులతో పాటు వచ్చిన పోలీసులు తనను కొట్టి వాహనం ఎక్కించారని నవాబ్ తెలిపారు. నవాబు, ఇతర వ్యాపారులు ఏం చేయాలో తెలియక రోజులు గడుపుతున్నారు. అధికారులు దాదాపు 60 దుకాణాలను ధ్వంసం చేశారని మసీదు ఇమామ్ ఖలీద్ తెలిపారు. మసీదుకు విద్యుత్ కనెక్షన్ కూడా తెగిపోయింది. జూలై 31న వైద్య కళాశాల ప్రాంగణం నుంచి సంఘ్ పరివార్ సంస్థలు జలాభిషేక యాత్రను ప్రారంభించాయి. యాత్రలో పాల్గొన్న వారికి స్థానిక వ్యాపారులు నీరు, ఆహారం కూడా అందించారు. ఖలీద్ వద్దకు చేరుకోగానే సంఘ్ పరివార్ మూకలు రెచ్చిపోయారు. గొడవలు రాజేశారు. దీనివల్ల వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న 2.6 ఎకరాల స్థలంలో అక్రమ కట్టడాలను కూల్చివేసి ముందస్తు నోటీసు ఇచ్చామని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. తమకు ముందస్తు నోటీసులు అందలేదని, మెడికల్ స్టోర్స్‌తో సహా లైసెన్స్‌తో నిర్వహిస్తున్నామని వ్యాపారులు తెలిపారు.

ఫొటో సౌజన్యం : దేశాభిమాని

బాధితులకు ధైర్యం చెబుతున్న సిపిఎం బృంద సభ్యులు నిలోత్పల్ బసు, వి. శివదాసన్, ఎఎ రహీం, ఇందర్‌జిత్ సింగ్

పరిహారం ఇవ్వాలి : సిపిఎం బృందం

ఇటీవలి మతోన్మాద హింసకు బలైన హర్యానాలోని నూహ్‌లో అధికారులు అన్యాయంగా కూల్చివేసిన వ్యాపారాల యజమానులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది. గురువారం సిపిఎం ప్రతినిధి బృందం ఆ ప్రాంతాన్ని సందర్శించింది. దుకాణాలను కూల్చివేసేందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, నూహ్‌లో ఇంటర్నెట్‌ను పునరుద్ధరించాలని, ప్రార్థనా స్వేచ్ఛను కూడా ఈ బృందం డిమాండ్ చేసింది. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు నిలోత్పల్ బసు, సిపిఎం ఎంపిలు వి. శివదాసన్, ఎఎ రహీం, సిపిఎం హర్యానా రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు ఇందర్‌జిత్ సింగ్‌లతో కూడిన బృందం నూహ్‌లోని వివిధ ప్రాంతాలను సందర్శించింది. బృంద సభ్యుల వద్ద బాధితులు కన్నీరు మున్నీరు అయ్యారు. అల్లర్లు, మైనార్టీలను ప్రభుత్వం బుల్డోజింగ్ చేసిన తరువాత నూహ్‌ను సందర్శించిన మొదటి ప్రతిపక్ష పార్టీ సిపిఎం. నూహ్‌లో సామాన్యులు పడుతున్న ఇబ్బందులను పార్లమెంట్‌లో లేవనెత్తుతామని ఎంపిలు తెలిపారు.

లాహైనా పట్టణంలోకి చొచ్చుకొస్తున్న కార్చిచ్చు మంటలను ఆందోళనగా చూస్తున్న ప్రజలు

హవాయి ద్వీపంలో చెలరేగిన దావానలం

- 36 మంది మృతి - దగ్ధమైన కార్లు, ధ్వంసమైన భవనాలు

వైలుకు, హవాయి : అమెరికా అటవీ ప్రాంతాల్లో కార్చిచ్చులు రేగడం ఇటీవల ఎక్కువుగా కనిపిస్తోంది. అలాంటిదే హవాయి ద్వీపంలోని మాయి పట్టణంలో సంభవించింది. ఈ మంటల ధాటికి శతాబ్దాల నాటి పట్టణంలో పలు భాగాలు ఆహుతయ్యాయి. 36 మంది చనిపోయారు. వేలాది మంది హవాయి వాసులు తమ ఇళ్ళను వీడి పరుగులు తీశారు. ఆకస్మాత్తుగా ద్వీపాన్ని చుట్టుముట్టిన మంటలకు రద్దీగా వుండే వీధుల్లోని అనేక కార్లు తగలబడి పోయాయి. లాహైనా పట్టణం చారిత్రక భవనాలకు ప్రసిద్ధి. అలాంటి చోట తలెత్తిన మంటలు పెద్ద ఎత్తున శిథిలాల కుప్పలను మిగిల్చాయి. 1700 శతాబ్దానికి చెందిన ఈ పట్టణం పర్యాటకులకు చాలా ఇష్టమైన ప్రాంతం. దట్టమైన పొగ ఆకాశమంతా కమ్ముకోవడంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు భయపడుతున్నారు. తన జీవిత కాలంలో ఎన్నడూ ఇలాంటి సంఘటనను చూడలేదని మాయి కౌంటీ మేయర్ రిచర్డ్ బిసెన్ వ్యాఖ్యానించారు. మంటల ధాటికి తాళలేక నీళ్ళలోకి దూకిన 14మందిని కాపాడినట్లు తీర ప్రాంత రక్షక దళాలు చెప్పాయి. మంటలకు కారణాలు వెంటనే తెలియరాలేదు. దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఈక్వెడార్ అధ్యక్ష అభ్యర్థి హత్య

క్విటో : ఈక్వెడార్ అధ్యక్ష అభ్యర్థి, పాత్రికేయుడు ఫెర్నాండో విల్లావిసెన్సియో వాలెన్సియో బుధవారం హత్యకు గురయ్యారు. ఉత్తర క్విటోలో కిరాయి హంతకులు హత్య చేసినట్లు అధికారులు తెలిపారు. కాన్‌స్ట్రుయే లిస్టా 25 మూవ్‌మెంట్ తరపున వాలెన్సియా ర్యాలీ నిర్వహిస్తుండగా ఈక్వెడార్ రాజధాని క్విటోకు ఉత్తరాన ఉన్న అండర్సన్ పాఠశాల కొలిజియంలో ఈ దాడి జరిగింది. స్థానిక కాలమానం ప్రకారం.. 6.00 గంటలకు కాల్పులు జరిగాయి. వాల్సెనియా తలపై మూడు రౌండ్ల కాల్పులు జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై జాతీయ పోలీసులు విచారణ చేపట్టారు. తీవ్ర గాయాలైన వాల్సెనియాను ఆస్పత్రికి తరలించామని, అయితే అప్పటికే మరణించాడని వైద్య బృందం నిర్ధారించిందని వాల్సెనియా మామ గాలో వాల్సెనియా వెల్లడించారు. ర్యాలీ జరుగుతున్న పాఠశాలపై సాయుధ దుండగులు విరుచుకుపడ్డారని, 40 సార్లు కాల్పులు జరిపారని అన్నారు. వాల్సెనియా తలలోకి బుల్లెట్లు దూసుకెళ్లాయని చెప్పారు. ఈ ఘటన నుండి తాను ప్రాణాలతో బయటపడ్డానని అన్నారు. లాస్ చోన్‌రోస్ అనే ముఠా నుండి వాల్సెనియాకు గతవారం బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. వాల్సెనియా మృతికి ఈక్వెడార్ అధ్యక్షుడు గిల్లెర్మో లాస్సో సంతాపం ప్రకటించారు. అతని కుటుంబానికి సానుభూతి తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అమెరికాలో కోవిడ్ కలకలం

- కొత్త వేరియంట్ గుర్తింపు

వాషింగ్టన్ : అమెరికాలో కరోనా వైరస్ కొత్త వేరియంట్ కలకలం రేపుతోంది. ఇటీవలే పుట్టుకొచ్చిన ఈజీ.5 వేరియంట్ దేశంలో కొత్త కరోనా కేసులకు కారణమవుతోందని అమెరికా అంటువ్యాధుల నియంత్రణ సంస్థ వెల్లడించింది. ఈజీ.5 వేరియోంట్ ఒమిక్రాన్ జాతికి చెందిన ఎక్స్‌బీబీ 1.9.2 రికాంబినెంట్ వైరస్ నుంచి పుట్టుకొచ్చిందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈజీ.5 వేరియంట్ ప్రస్తుతం 17 శాతం కరోనా వైరస్ కేసులకు కారణమైందని అమెరికా అంటువ్యాధుల నియంత్రణ సంస్థ వెల్లడించింది. ఈ కొత్త మ్యూటేషన్ గతంలో ఇతర కరోనా వేరియంట్లలో కూడా గుర్తించినట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు.



ఈజీ.5 వేరియమంట్ కన్నా.. ఈజీ.5.1 అని పిలవబడే మరో కొత్త వేరియంట్ వేగంగా వ్యాపిస్తోందని శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రస్తుతం ఈజీ5.1 వేరియంట్ బ్రిటన్‌ని వణికిస్తోంది. ఈ వేరియంట్ వ్యాప్తి భారత్‌లో కూడా విజృంభిస్తోందని ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. ఈ వేరియంట్ కేసులు మహారాష్ట్రలో గణనీయంగా నమోదవు తున్నాయి. ఒమిక్రాన్ వేరియంట్ సోకిన వారిలో కనిపించిన వ్యాధి లక్షణాలే.. ఈ కొత్త వేరియంట్ సంక్రమించిన వారిలో కూడా కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు. సాధారణంగా ఒమిక్రాన్ వేరియంట్ సోకిన వారిలో ముక్కు కారడం, తీవ్రమైన తల నొప్పి, గొంతు నొప్పి, తుమ్ములు, ఆయాసం లాంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయని, కొత్త వేరియంట్ ఈజీ.5.1 సోకిన వారిలో కూడా ఈ లక్షణాలే కనిపిస్తున్నాయని పరిశోధకులు వెల్లడించారు.

మణిపూర్‌లో మరో ఘోరం

- చురచంద్‌పూర్‌లో మహిళపై గ్యాంగ్ రేప్
- మే 3న దారుణం, తాజాగా ఫిర్యాదు

ఇంఫాల్ : మణిపూర్‌లో ఇద్దరు మహిళల్ని నగ్నంగా ఊరేగించిన అమానవీయ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే ఇలాంటి ఘోరాలు అక్కడ లెక్కకు మించి జరుగుతున్నాయి. ఒక్కొక్కటీ వెలుగులోకి వస్తున్నాయి. మణిపూర్‌లో హింసాకాండ ప్రారంభమైన మే 3న చురచంద్‌పూర్ జిల్లాలో 37 ఏళ్ల మహిళ సామూహిక అత్యాచారానికి గురయ్యారు. బాధిత మహిళ బిష్ణుపూర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేయడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు అదే రోజున ఈ కేసును చురచంద్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఫిర్యాదు ప్రకారం మే 3న సాయంత్రం 6:30 గంటల సమయంలో ఈ దారుణం జరిగింది. ఆరుగురు వ్యక్తులు తనను కిరాతకంగా కొట్టి అఘాయిత్యానికి పాల్పడ్డారని ఏళ్ల మహిళ తన ఫిర్యాదులో తెలిపింది. 'మే 3వ తేదీన మణిపూర్‌లో అల్లర్లు చెలరేగినప్పుడు, కొందరు దుండగులు మా ఇంటిని తగలబెట్టేశారు. అప్పుడు నేను నా ఇద్దరు కుమారుల్ని, మేనకోడల్ని వీపుపై ఎత్తుకొని.. వదినతో కలిసి ఇళ్లు వదిలి పారిపోతున్నాం. మా వదిన కూడా తన వీపుపై ఒక బిడ్డను ఎత్తుకుంది. కొంత దూరం పరిగెత్తిన తర్వాత నేను బాగా అలసిపోయి కుప్పకూలిపోయాను. అప్పుడు పిల్లల్ని తీసుకొని వెళ్లిపొమ్మని చెప్పగా.. వదిన వారిని తీసుకొని వెళ్లింది. నేను ఎలాగోలా పైకి లేచి పారిపోతుండగా.. ఐదారుగురు దుండగులు నన్ను పట్టుకున్నారు. వాళ్లు నన్ను దూషించడంతో పాటు నాపై దాడి చేశారు. నేను ప్రతిఘటించగా.. వాళ్లు నన్ను బలంగా కొట్టి, రోడ్డుపై పడేశారు. అనంతరం ఒకరి తర్వాత మరొకరు నాపై అత్యాచారానికి పాల్పడ్డారు" అని ఆ మహిళ తన జీరో ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఆ దుండగులు తనపై ఎగబడటంతో తన ఆరోగ్యం దెబ్బతిందని, మానసికంగానూ కుంగిపోయానని, దాంతో తాను ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నానని తెలిపారు. అయితే ఏదో విధంగా ధైర్యాన్ని కూడగట్టుకొని, ఇంఫాల్‌లోని ఓ ఆసుపత్రికి వెళ్లానని.. కానీ తన పరిస్థితిని ఎలా వివరించాలో తెలియక వెనక్కు తిరిగి వచ్చేశానని చెప్పారు. అయితే తరువాత మరి కొన్ని రోజుల్లోనే తన ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆసుపత్రిలో చేరానని.. అక్కడి వైద్యులు తనకు చికిత్స ఇచ్చి, తనలో ధైర్యం నింపారని పేర్కొన్నారు. తన తప్పేమీ లేకున్నా, తనపై ఆ దుండుగులు చేసిన దారుణానికి తానెంతో బాధపడ్డానని తెలిపారు. తనపై దాడి చేసి, అత్యాచారానికి పాల్పడ్డ దుండగులకు తగిన శిక్ష విధించాలని ఆమె కోరారు.

ఇక చైర్మన్‌గా ఉండను!

- కేంద్రం తీరుపై జైరాం రమేష్ ఆగ్రహం
- బిల్లులనూ బుల్డోజ్ చేశారని విమర్శ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో



పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా కొనసాగే ప్రసక్తే లేదని సైన్స్, టెక్నాలజీ, పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ జైరాం రమేష్ అన్నారు. మోడీ ప్రభుత్వం మూడు కీలక బిల్లులను సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి సూచించకుండానే బుల్డోజ్ చేసిందని ఆయన విమర్శించారు. అటవీ సంరక్షణ సవరణ బిల్లు, జీవవైవిధ్య సవరణ బిల్లు, అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ఏర్పాటు బిల్లును సమూలంగా సవరించే బిల్లుల ఆమోదాన్ని ఆయన ప్రస్తావించారు. గత కొన్ని రోజులుగా పార్లమెంట్ బుల్డోజ్ చేసి మూడు ముఖ్యమైన బిల్లులను స్టాండింగ్ కమిటీకి ఉద్దేశపూర్వకంగా సూచించలేదని ఆయన ట్వీట్ చేశారు. అంతేకాదు, డిఎన్ఎ టెక్నాలజీ రెగ్యులేషన్ బిల్లుపై కమిటీ అనేక ముఖ్యమైన సూచనలతో కూడిన సమగ్ర నివేదికను సమర్పించిందన్నారు. మోడీ ప్రభుత్వం దానికి బదులుగా క్రిమినల్ ప్రొసీజర్ ఐడెంటిఫికేషన్ బిల్లుతో బైపాస్ చేసిందని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో తాను స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా కొనసాగడం సాధ్యం కాదని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం మరో సంస్థాగత యంత్రాంగాన్ని పనికి రానిదిగా మార్చిందని ధ్వజమెత్తారు. స్టాండింగ్ కమిటీని దాటవేసి జీవవైవిధ్యం, అటవీ సంరక్షణ సవరణ బిల్లులను పరిశీలించేందుకు పార్లమెంట్ సంయుక్త కమిటీలను ఏర్పాటు చేయడాన్ని జైరాం రమేష్ గతంలో ప్రశ్నించారు. దీనిపై రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌కు లేఖలు కూడా రాశారు.

నైవేలిపై కేంద్రానికి ఎన్‌జిటి నోటీసులు

చెన్నై : తమిళనాడులోని నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎల్‌సిఐఎల్) ప్లాంట్ విషయంపై కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎంఒఇఎఫ్ సిసి)కు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) గురువారం నోటీసులు జారీ చేసింది. ఎన్ఎల్‌సిఐఎల్‌తో నైవేలి, చుట్టు ప్రక్కల గ్రామాలు తీవ్రస్థాయిలో కాలుష్య ముప్పును ఎదుర్కొంటున్నాయని వార్తా నివేదికల నేపథ్యంలో సుమో మోటోగా ఈ కేసును ఎన్‌జిటి స్వీకరించింది. నేవేలి పరిసర గ్రామాల నుంచి తాగునీటిలో అధిక స్థాయిలో పాదరసం, సెలీనియం, ఫ్లోరైడ్ ఉన్నట్లు కొన్ని సంస్థలు చేసిన అధ్యయనంలో వెల్లడయింది. ఈ అధ్యయనం ప్రకారం వడక్కువెల్లూర్ నుంచి సేకరించిన తాగునీటిలో పాదరసం కంటెంట్ అనుమతించిబడిన పరిమితి కంటే 250 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు వెల్లడయింది. నేవేలి చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు కిడ్నీ వ్యాధులు, శ్వాసకోశ, చర్మ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. కాలుష్యం వల్ల గాలి, నేల, సహజ నీటి వనరులు కాలుషితం కాగా, వ్యవసాయ దిగుబడి క్షీణించింది. ఈ వార్తలతో కేంద్ర పర్యావరణ శాఖతో పాటు తమిళనాడు కాలుష్య నియంత్రణ మండలి (టిఎన్‌పిసిబి), మున్సిపల్ పరిపాలన- నీటి సరఫరా, కుడ్డలూర్ జిల్లా కలెక్టర్‌లకు కూడా జస్టిస్ పుష్పా సత్యనారాయణ, నిపుణులు డాక్టర్ సత్య కొలార్‌పతిలతో కూడిన ఎన్‌జిటి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.

రికార్డుల నుండి రాహుల్ వ్యాఖ్యల తొలగింపు

ప్రభుత్వ టీవీలోనూ కన్పించని కాంగ్రెస్ నేత

న్యూఢిల్లీ : సస్పెన్షన్‌ను ఎత్తివేసిన అనంతరం బుధవారం లోక్‌సభలో అడుగు పెట్టిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్రంపై నిప్పులు చెరిగారు. అయితే ఆయన ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుండి తొలగించారు. మరోవైపు రాహుల్ ప్రసంగిస్తుండగా ప్రభుత్వ టీవీ ఛానల్ సంసద్ ఆయనను చూపలేదని ప్రతిపక్షాలు విమర్శించాయి. మణిపూర్ హింసపై మోడీ మౌనాన్ని రాహుల్ తన ప్రసంగంలో తప్పుపట్టారు. మోడీ దేశ వ్యతిరేకి అని, మణిపూర్‌లో భరతమాతను చంపేశారని మండిపడ్డారు. అయితే బుధవారం రాత్రి లోక్‌సభ రికార్డులను పరిశీలించగా రాహుల్ ప్రసంగంలోని కొన్ని భాగాలు కన్పించలేదు. మొత్తంగా 24 పదాలను తొలగించారు. ఇందులో రెండు ప్రస్తావనలు స్పీకర్ ఓం బిర్లాను ఉద్దేశించినవి. వ్యాపారవేత్త గౌతమ్ అదానీ పేరును కూడా రాహుల్ ప్రస్తావించారు. 'నేను అదానీ గురించి మాట్లాడితే మీ సీనియర్ నాయకుడికి అగ్రహం వచ్చి ఉంటుంది. ఆయన కోపం మీ మీద కూడా ప్రభావం చూపుతుంది' అని స్పీకర్‌ను ఉద్దేశించి రాహుల్ అన్నారు. ఈ వ్యాఖ్యలను ఆ తర్వాత రికార్డుల నుండి తొలగించారు. అంతేకాక మణిపూర్‌లో మోడీ భరతమాతను హత్య చేశారంటూ చేసిన వ్యాఖ్యలలో కూడా 'హత్య' అనే పదాన్ని తొలగించారు. దీనితో పాటు దేశద్రోహి, హంతకుడు, హత్య అనే పదాలనూ తొలగించారు.

ప్రతిపక్ష నేతలను కూడా...

అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా ఇండియా కూటమి సభ్యులు మాట్లాడుతుంటే సంసద్ టీవీ వారిని చూపించలేదని ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు. చాలా సందర్భాలలో స్పీకర్ స్థానాన్ని మాత్రమే చూపించారని తెలిపారు. బీజేపీ మంత్రులు, ఎంపీలు మాట్లాడేటప్పుడు మాత్రం కెమేరాలను వారి వైపే తిప్పి ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రసంగంలో 40% కంటే తక్కువగానే సంసద్ టీవీ చూపిందని కాంగ్రెస్ ఎంపీ జై రాం రమేష్ ట్వీట్ చేశారు. రాహుల్ 37 నిమిషాల పాటు ప్రసంగిస్తే కేవలం 14 నిమిషాల 37 సెకన్లు మాత్రమే టీవీలో ఆయనను చూపించారని తెలిపారు. డీఎంకే సభ్యురాలు కనిమొళి ప్రసంగించే సమయంలో కూడా టీవీలో సభాపతినే చూపించారు. అయితే సభాపతి స్థానంలో ఉన్న కిరిత్ ప్రేమ్‌భాయ్ సోలంకి ప్రతిపక్షాల ఆరోపణను తోసిపుచ్చారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపీ ఫరూఖ్ అబ్దుల్లా ప్రసంగించేటప్పుడు కూడా ఆయన్ని చూపకుండా స్పీకర్ స్థానంలో కూర్చున్న రమాదేవిని చూపించారు.

పంట మార్పు

నాచారం అనే ఊరిలో యాదయ్య, విజయ అనే రైతు దంపతులు ఉన్నారు. ఒకసారి వర్షాలు పడిన తర్వాత, తమ పొలంలో పత్తి విత్తనాలు వేశారు. వీరిని చూసి ఊరి వారందరూ పత్తి విత్తనాలు వేశారు. ఇలా చుట్టుపక్కల గ్రామాల రైతులు కూడా అందరూ ఇదే పంట వేశారు. రైతులందరు పత్తి బాగా పండించారు.

కొన్ని నెలల తర్వాత రైతులు పండించిన పత్తిని మార్కెట్‌కు తీసుకెళ్లారు. పత్తి ఎక్కువ వచ్చినందు వల్ల వ్యాపారులు ఎక్కువ ధర ఇవ్వలేదు. దీంతో రైతులు నష్టపోయారు. చేసిన అప్పులు కూడా తీరలేదు. మరుసటి రోజు నాచారం రైతులందరూ గ్రామ వేదిక వద్ద సమావేశమయ్యారు.

'ఇక నుంచి మనమందరం ఒకే రకమైన పంట వేయవద్దు, వేర్వేరు పంటలు సాగు చేద్దాం. అప్పుడే మన పంటలకు మంచి గిరాకీ వస్తుంది. అప్పులు తీరతాయి' అని నిర్ణయం తీసుకున్నారు.

ఆ ప్రకారం తర్వాతి సంవత్సరం వేర్వేరు పంటలు వేశారు. కొందరు కూరగాయలు, మరికొందరు పళ్ళ తోటలు సాగుచేశారు. కొన్ని నెలల తర్వాత అందరి పంటలు చేతికి వచ్చాయి. తమ పంట ఉత్పత్తులను పట్టణానికి తీసుకెళ్ళి అమ్మారు. వేర్వేరు పంటలు కావడం వలన అన్ని పంటలకు మంచి ధర పలికింది. ఆ ఏడాది రైతులకు తగినన్ని డబ్బులు వచ్చి అప్పులు తీరాయి.

- మిద్దె గణేష్,
పదవ తరగతి,
జక్కాపూర్, సిద్దిపేట జిల్లా,
99590 07914.

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ ఉన్న బొమ్మల పేర్లలో ఒక అక్షరం మేం ఇచ్చాం. మిగిలినది మీరు పూరించండి.



నేను గీసిన బొమ్మ

రావణ్ మున్నా,
వేపగుంట,
వైజాగ్.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

JEEVANA జీవన the family

అనాదిగా ఎన్నో ఆచారాలు మహిళలను తక్కువవారిగా, అపవిత్రులుగా ముద్రవేసి, అణచివేస్తూనే ఉన్నాయి. వాటిలో ముఖ్యంగా రుతుక్రమం సమయంలో పాటించే నిబంధనలు మరీ జుగుప్సాకరంగా ఉంటాయి. విచారించాల్సిన విషయమేమంటే.. ఆ నియమాలు, కట్టుబాట్లు సంస్కృతిలో భాగమని, ఇటువంటివి వెలుగుచూడడం తమని అవమానించడమేనని కొంతమంది మహిళలు భావించడం. తమిళనాడులోని కొన్ని మారుమూల గ్రామాల్లో రుతుక్రమం సమయంలో పాటిస్తున్న కట్టుబాట్లు మహిళల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని ఏవిధంగా ప్రభావితం చేస్తున్నాయో చూద్దాం.

ఆచారం పేరుతో అమ్మలకు అవమానం!

అరియగౌడంపట్టి గ్రామంలో నాయకర్ వీధి ఊరి మధ్యలో నిర్మించిన ఇంటి మెట్లపై ఓ 13 ఏళ్ల బాలిక కూర్చొని ఉంది. ఆ రోజు తన రుతుక్రమం ప్రారంభమైన రోజు. ఐదు రోజుల పాటు తను అక్కడే ఉండాలి. 'విశ్రాంతి గృహం' అని పిలిచే ఆ ఇంటిలో శిథిలావస్థలో ఉన్న మరుగుదొడ్డి, పచ్చగా పాచి పట్టుకుపోయిన నీళ్ల తొట్టె వారి అవసరాలు తీరుస్తున్నాయి. ముగ్గురి వసతికి వీలైన ఆ ఇంట్లో ఒక్కోసారి 8 మంది వరకు తలదాచుకుంటారు. దుమ్ము, ధూళితో బూజు పట్టుకుపోయిన గోడలతో ఉన్న ఆ ఇంటిలో వారంతా ఇరుక్కుని పడుకోవాలి. ఆ ఐదు రోజులూ.. ఇంటి నుండి ఎవరో ఒకరు వీరికి ఆహారం తెచ్చిపెడతారు. వీళ్ల దగ్గర ఉన్న ఓ పళ్లెంలో ఆ పదార్థాలను విసిరినట్లు వేస్తారు.

'విశ్రాంతి' అంటే ఇదా?

తమిళనాడులో చాలా గ్రామాల్లో వ్యవసాయం జీవనాధారం. మహిళలు, పురుషులు సమానంగా కష్టపడితేనే పంట చేతికొస్తుంది. అటువంటి చోట ఐదు రోజులు మహిళలు వ్యవసాయ పనులకు వెళ్లకపోతే.. ఆ ప్రభావం పంట దిగుబడిపై పడుతుంది. దీంతో రుతుక్రమంలో ఉన్నప్పుడు ఇంటిపనులకు మాత్రమే దూరం చేసి, వ్యవసాయ పనులకు మాత్రం అనుమతి ఇస్తారు. 'ఇంటికి వర్తించే కీడు పంటలకు వర్తించదా' అని ప్రశ్నిస్తే- దానికి ఆ ఊరి పెద్దల నుంచి సమాధానం దొరకదు.

నమ్మకల్, మదురై, విరుధ్‌నగర్ జిల్లాల్లో అనేక ప్రదేశాల్లో ఈ ఆచారం పాటిస్తున్నారు. పెంకులతో కప్పబడి, ఏవిధమైన అరలు నిర్మించకుండా నాలుగు గోడలను కలుపుతూ ఒక తలుపు నిర్మాణంతో ఉన్న ఈ ఇళ్లు ఊరి మధ్యలో ఉండడం వల్ల.. ఎవరు, ఎప్పుడు రుతుక్రమంలో ఉన్నారో ఊరందరికీ తెలిసిపోతుంది.

రోడ్డుపై అన్నం తినాలి!

రుతుక్రమంలో ఉన్న కోడలికి, ఆమె అత్త గారు ఇంటి బయట రోడ్డుపై అరటి ఆకులో అన్నం పెట్టడాన్ని గత జులైలో ఓ యూట్యూబర్ వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టింది. అది బాగా వైరల్ అయ్యింది. ఇంట్లోకి ప్రవేశం లేని ఆ మహిళ తప్పనిసరి పరిస్థితుల్లో 'ముట్టువీడు'లో తలదాచుకోవడం, ఆమెకు ఆహారం పెట్టే విషయంలో కుటుంబ సభ్యులు పాటిస్తున్న వైనాన్ని వీడియో తీసి పెట్టడాన్ని గ్రామస్తులు తీవ్రంగా ఖండించారు. 'ఇది మా రహస్యాన్ని బట్టబయలు చేయడమేన'ని ఆ యూట్యూబర్‌పై మండిపడ్డారు. ఫలితంగా కొన్ని రోజులకు ఆ వీడియో తొలగించారు. కోడలికి రోడ్డుపై అన్నం పెట్టిన అత్తను 'ఇది మీకు తగునా.. కోడలిని ఇంత అగౌరపరుస్తారా? మీ కొడుక్కి ఇలాగే రోడ్డుపై అన్నం పెడతారా?' అని ప్రశ్నిస్తే.. 'ఇది మా గ్రామ కట్టుబాటు. నా కొడుకు రోడ్డు మీద తినడానికి ఆడికేమీ రుతుక్రమం రాదు కదా?' అని గట్టిగా ఆమె సమాధానం చెప్పడం కూడా ఆ వీడియోలో కనిపిస్తుంది.

పశువులతో సమానంగా ...

'ఈ ఆచారం మా సాంప్రదాయం. దీన్ని ఆచరించకపోతే మా కుటుంబానికి అరిష్టం. రుతుక్రమం సమయంలో ప్రత్యేక సౌకర్యాలు లేని వాళ్లే ఇక్కడికి వస్తారు. మిగిలిన వారు ఇళ్ల దగ్గరే ఉండిపోతారు. ఈ విషయాన్ని భూతద్దంలో పెట్టి చూడడమెందుకు' అని ఆ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇంట్లోనే ఉండడమంటే ఆ ఇంటి వరండాలోనో.. పశువుల దొడ్డిలోనే ఉండడమని అర్థం. రుతుక్రమంలో ఉంటే ఆ మహిళపై అంత వివక్ష చూపించాలా.. పశువుల పాకలో నివసించాలా.. ఆ జంతువులతో కలసి పడుకోవడం.. తినడమంటే.. ఆ ఐదు రోజులూ.. ఆమె కూడా... ఎంత అమానవీయం! అని మహిళా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

విద్యావంతుల్లో వెసులుబాటు

'30 ఏళ్ల క్రితం వరకు ఈ ఆచారం ఇక్కడ అమలులో ఉంది. గ్రామంలో కొంతమంది పిల్లలు విదేశాల్లో విద్యాభ్యాసం చేశారు. ఉన్నత కొలువుల్లో స్థిరపడ్డారు. విదేశీ సాంప్రదాయంలో రుతుక్రమం పెద్ద విషయంగా పరిగణించక పోవడాన్ని మొదట వ్యతిరేకించినా ఆ తరువాత కాలంలో వారు కూడా ఆ ఆచారాన్ని ద్వేషించారు. క్రమేణా మా గ్రామంలో ఆ నియమాలు తుడిచిపెట్టుకుపోయాయి' అంటున్న ఓ గ్రామం విరుధునగర్ జిల్లాలో ఉంది. అయితే ఈ గ్రామానికి ఆనుకుని ఉన్న కొన్ని గ్రామాల్లో ఉన్నత విద్యావంతులున్నప్పటికీ ఈ ఆచారం కనిపిస్తోంది.

ప్రసవం తరువాత కూడా ...

ప్రసవానంతర సమయంలో కూడా ఇక్కడి మహిళలు ఈ 'ముట్టువీడు'లో నివసిస్తున్నారు. బాలింతతో పాటు నవజాత శిశువు కూడా ఆ అపరిశుభ్ర వాతావరణంలో ఉండడం వారి ఆరోగ్యాలకు ఎంత చేటు చేస్తుంది. అయినా అవేవీ వారికి పెద్ద విషయాలుగా కనిపించడం లేదు. పైగా 'ఈ పద్ధతులు పాటించమని మమ్మల్ని ఎవరూ బలవంతం చేయరు.. స్వచ్ఛందంగా మేమే ఇవి పాటిస్తున్నాం. మా కుటుంబాలు బాగుండాలంటే ఇలా చేయాల్సిందే.. ఈ విషయాన్ని మీడియాలో ప్రచారం చేయడం మా గౌరవాన్ని తగ్గించడమే' అని ఓ గ్రామస్తురాలు అభిప్రాయపడింది.

తప్పనిసరి పరిస్థితుల్లో..

ఇతర ప్రాంతాల నుండి ఈ ఊరికొచ్చిన కోడళ్లకి ఇది తప్పనిసరి వ్యవహారంగా మారిపోయింది. 'పెళ్లయిన తరువాత నాకు మొదటి పీరియడ్ వచ్చినప్పుడు మా అత్త నన్ను 'ముట్టువీడు'కి పంపించింది. ఊరికి దూరంగా విసిరివేసినట్లు ఉన్న ఆ ఇంట్లో ఉండడానికి నాకు చాలా భయమేసింది. మా అమ్మ వాళ్ల ఇంట్లో ఈ ఆచారం లేదు. కానీ ఇక్కడ ఇది పాటించాల్సిందే నని నియమం ఉంది. తప్పదం లేదు' అని కూవలాపురానికి వచ్చిన ఓ కొత్తకోడలు అంటోంది.

స్వచ్ఛందమన్నా, బలవంతంగానైనా ఆచారాల పేరుతో మహిళలను అగౌరపర్చడం ఇంకెన్నాళ్లు.. తమిళనాడు ఒక్కచోటే ఈ ఆచారాలు జరగడం లేదు. నగరాలు, పట్టణాలు, ఉన్నత విద్యావంతులున్న కుటుంబాల్లో సైతం నేటికీ ఈ ఆచారాలు కనిపిస్తున్నాయి. 'రుతుక్రమం ఓ జీవక్రియ' అన్న అవగాహన అందరికీ రావాలి. అప్పుడే సమాజం ముందడుగు వేస్తుంది.

'ద గార్డియన్' పత్రిక నివేదిక ప్రకారం.. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల్లో ఇప్పటికీ రుతుక్రమ రోజుల్లో దూరంగా పెట్టే ఆచారం అమల్లో ఉంది. ఊరికి దూరంగా ఒంటరిగా ఉన్న సందర్భాల్లో మహిళలు అడవి మృగాలకు బలైన సంఘటనలు కూడా ఉన్నాయి. పరిశుభ్రత పాటించకపోవడం వల్ల అనారోగ్య సమస్యలతో మరణించిన సంఘటనలు అనేకం వెలుగు చూశాయి. 2018 నుంచి నేపాల్ ప్రభుత్వం రుతుక్రమ నియమాలను బలవంతంగా అమలుచేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టింది. నష్ట పరిహారం, జైలుశిక్ష వంటి శిక్షలు అమలౌతాయని హెచ్చరించింది. శిక్షలు వేయడంగా కాకపోయినా మన దగ్గరా అలాంటి గ్రామాల్లో తగిన చైతన్యం వచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి.

జైలర్ కోసం జపాన్ నుంచి ...

రజనీకాంత్ నటించిన 'జైలర్' సినిమా గురువారం విడుదలైంది. తొలి రోజు చూసేందుకు కోసం ఓ జంట జపాన్ నుంచి చెన్నైకు వచ్చింది. రజనీకాంత్ హీరోగా నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'జైలర్' ఇక రజనీకాంత్‌కు విదేశాల్లోనూ భారీగా అభిమానులున్న విషయం తెలిసిందే. జపాన్‌లోని ఒసాక నుంచి ఓ జంట చెన్నై వచ్చి ఈరోజు మొదటి షోను చూసింది. అక్కడ కూడా ఈ సినిమా విడుదలైనప్పటికీ రజనీ సొంత గడ్డపై చిత్రాన్ని వీక్షించాలని ఇంత దూరం వచ్చినట్లు వాళ్లు చెప్పారు. సినిమా ఎంతో బావుందని ఆనందం వ్యక్తం చేశారు. ఇక మరో జంట చైనా నుంచి వచ్చి 'జైలర్'ను వీక్షించింది.

సెప్టెంబర్ 2న 'ఓజీ' అప్డేట్

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో, సుజిత్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఓజీ'. ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా సెప్టెంబర్ 2న ఓ అప్డేట్ ఉంటుందంటూ మేకర్స్ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రకాష్ రాజ్, శ్రీయా రెడ్డి, అర్జున్ దాస్, హరీష్ ఉత్తమన్, ఇతర ప్రముఖ నటీనటులు ఉన్నారు. డివివి ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం థమన్ అందిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్‌లో విడుదల కానుంది.

'భీమా' హీరోయిన్లు

గోపీచంద్, కన్నడ దర్శకుడు ఎ హర్ష కాంబినేషన్‌లో రాబోతున్న 'భీమా' చిత్రంలో హీరోయిన్ల వివరాలను మేకర్స్ ప్రకటించారు. ప్రియా భవాని, మాళవిక శర్మ గోపీచంద్‌కు జంటగా నటిస్తున్నారనిచిత్రబృందం తెలిపింది. కెకె రాధా మోహన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై రూపొందుతోంది. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

రాజకీయాల్లోకి మమ్మల్ని లాగొద్దు

'రాజకీయాల్లోకి నన్ను, నా పిల్లలను లాగొద్దు. పవన్ కళ్యాణ్‌కు, నాకు సంబంధించిన అంశాలతో, సినిమాలు, వెబ్ సిరీస్‌లు రూపొందిస్తామని కొంతమంది వ్యక్తులు ప్రకటిస్తున్నారు. దయచేసి అలా చేయవద్దు. రాజకీయాల్లోకి పిల్లలను, మహిళలను తీసుకురావడం సమంజసం కాదు. నా వ్యక్తిగత జీవితాన్ని బహిర్గతం చేయొద్దు' అని రేణుదేశాయ్ అన్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై సినిమాలు తీస్తామని కొంతమంది ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోషల్‌మీడియా వేదికగా రేణుదేశాయ్ పైవిధంగా స్పందించారు.

నేడు 'భోళాశంకర్' ర్యాలీ

చిరంజీవి నటించిన తాజా సినిమా 'భోళాశంకర్' శుక్రవారం విడుదల కానుంది. ఐదు దశాబ్ధాలుగా చిరు సినీ పరిశ్రమలో హీరోగా కొనసాగుతున్నారు. బోళాశంకర్ సినిమా విడుదల సందర్భంగా హైదరాబాద్ వీధుల్లో దాదాపు 600 కిలోమీటర్ల మేరకు భారీ ర్యాలీ నిర్వహిస్తారని చిరంజీవి అభిమానులు ప్రకటించారు.

'సీతా కళ్యాణ వైభోగమే' చివరి షెడ్యూల్ ...



సుమన్, గరీమ చౌహన్ హీరో హీరోయిన్లుగా పరిచయమవుతున్న సినిమా 'సీతా కళ్యాణ వైభోగమే'. డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత 'దిల్' రాజు క్లాప్ ఇచ్చిన ఈ సినిమాలో భారీ యాక్షన్ ఎపిసోడ్స్, మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్నాయని చిత్ర నిర్మాతలు తెలిపారు. ఇటీవలే గోవాలో ప్రముఖ కొరియోగ్రాఫర్ భాను మాస్టర్ నేతృత్వంలో దాదాపు 250 మంది డ్యాన్సర్లతో ఒక పాటను చిత్రీకరించారు. నల్లమల అటవీ ప్రాంతంలో 100 మంది ఫైటర్లతో భారీ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రాన్ని దసరాకు విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది.

సింధు, డబుల్స్ జోడీలకు సులువైన డ్రా

- తొలిరౌండ్‌లో బై
- ప్రణయ్, లక్ష్యసేన్‌కు కష్టం
- ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ డ్రా విడుదల

కౌలాలంపూర్(మలేషియా): ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్(బిడబ్ల్యుఎఫ్) టోర్నమెంట్‌లో భారత షట్లర్లకు సులువైన డ్రా వచ్చింది. కౌలాలంపూర్ హెడ్‌క్వార్టర్స్ ఈ టోర్నమెంట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. మహిళల సింగిల్స్‌లో పివి సింధు, పురుషుల డబుల్స్, మహిళల డబుల్స్‌లో ఒక్కో జోడీకి తొలిరౌండ్‌లో బై లభించాయి. ఆ తర్వాత పివి సింధు మూడోరౌండ్‌లో నొజొమి ఒకుహర(జపాన్), క్వార్టర్‌ఫైనల్లో రిచ్‌నాక్ ఇంటనాన్ (థాయ్‌లాండ్)తో తలపడనుంది. టైటిల్ నెగ్గే క్రమంలో ప్రపంచ నంబర్‌వన్ క్రీడాకారిణి అన్ సే యంగ్‌ను ఢీ కొట్టాల్సి ఉంటుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో సీడింగ్ దక్కిన హెఎస్ ప్రణయ్, సాత్విక్-చిరాగ్ శెట్టి జోడీలకు సులువైన డ్రా లభించింది. యువ షట్లర్ లక్ష్య సేన్‌కు 11వ సీడింగ్ దక్కింది. ఇక ప్రణయ్ తొలి మ్యాచ్‌లో ఫిన్లాండ్‌కు చెందిన కల్లె కల్జొనెన్‌తో తలపడనున్నాడు. లక్ష్య సేన్ మారిషస్ ఆటగాడు గార్జెస్ జులియన్ పాల్‌తో, కిదాంబి శ్రీకాంత్ జపాన్ ప్లేయర్ కెంటా నిషిమొటోతో పోటీపడనున్నారు. ఈ టోర్నమెంట్ ఆగస్టు 21 నుంచి 27 వరకు జరుగనుంది. మహిళల డబుల్స్‌లో త్రీసా జాలీ, గాయత్రి గోపిచంద్‌కు కూడా మొదటి రౌండ్ బై లభించింది. అశ్విని భక్త్, శిఖా గౌతమ్ జోడీ నెదర్లాండ్స్‌కు చెందిన డెబొరా జిల్లె, చెరిల్ సీనెన్ జంటను ఢీ కొట్టనుంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్, ఎన్ సిక్కిరెడ్డి ద్వయం స్కాట్లాండ్ జోడీ ఆడం హల్, జులీ మ్యాక్‌ఫెర్సన్‌తో పోటీ పడనుంది. మరో భారత ద్వయం వెంకట్ ప్రసాద్, జుహీ దేవగన్ జర్మనీకి చెందిన జోన్స్ రల్ఫీ జాన్సెన్, లిండా ఎఫ్లెర్‌తో తలపడనుంది. మొత్తం 16మంది భారత్ షట్లర్లు ఈ టోర్నమెంట్ బరిలోకి దిగనున్నారు.

ఎదురులేని హర్మన్‌ప్రీత్ సేన

- నేడు జపాన్‌తో ఢీ
- ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ

చెన్నై: ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ దశలో ఓటమి ఎరుగని హర్మన్‌ప్రీత్ సేన మరో కీలక మ్యాచ్‌కు సిద్ధమైంది. లీగ్ దశలో ఆడిన ఐదు మ్యాచుల్లో నాలుగింట్లో గెలిచి ఓ మ్యాచ్‌ను డ్రాగా ముగించిన భారత్.. శుక్రవారం జపాన్‌తో సెమీస్ మ్యాచ్‌కు సిద్ధమైంది. లీగ్ దశలో ఇరుజట్ల మధ్య జరిగిన మ్యాచ్ 1-1గోల్స్‌తో సమం కావడంతో ఈ మ్యాచ్‌కు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక జపాన్ జట్టు గ్రూప్ దశలో నాల్గోస్థానంలో నిలిచి సెమీస్‌కు అర్హత సాధించింది. భారతజట్టుతో మ్యాచ్‌ను డ్రా చేసుకోవడంతోనే ఆ జట్టు సెమీస్‌కు చేరేందుకు దారి సుగమమైంది. గ్రూప్ దశ ముగిసిన తర్వాత కొరియా, జపాన్, పాకిస్తాన్ జట్లు 5పాయింట్లతో సమంగా ఉన్నా.. కొరియా, జపాన్ జట్లు గోల్స్ అంతరంతో పాక్‌ను వెనక్కి నెట్టి సెమీస్‌కు చేరాయి. భారత్, మలేషియా జట్లు గ్రూప్ దశలో టాప్-2లో నిలిచి అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాయి. దీంతో హర్మన్‌ప్రీత్ సేన్ ఫైనల్‌కు చేరాలంటే ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాల్సిన పరిస్థితి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68